

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం

శ్రీకాకుళం

బుధవారం

1-5-2024

పేజీలు6


# విశాఖ నుంచి 134 మంది పోటీ!

**- ఎన్నికల బరిలో లోక్ సభకు 33, అసెంబ్లీలకు 101 మంది - కోడ్ అమల్లో భాగంగా వస్తు, ధన రూపేణా రూ.13.41 కోట్లు జప్తు - ఎన్నికల సిబ్బందికి మే 5,6,7 తేదీల్లో, అత్యవసర సేవకులకు 7, 8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్**



విశాఖపట్నం, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్ : జిల్లాలో నామినేషన్ల ప్రక్రియను పూర్తి పారదర్శక విధానాల మధ్య అత్యంత విజయవంతంగా నిర్వహించామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియల అనంతరం విశాఖపట్టణం లోక్ సభ స్థానంలో 33 మంది, అసెంబ్లీల బరిలో 101 మంది వెరసి మొత్తం మిగతా 2లో



# సుందరపు వద్దు.. సంక్షేమమే ముద్దు

## స్తబ్దతగా పవన్ అభిమానులు -టీడీపీపైనే ఆశలు

అనకాపల్లి, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్: త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఎలమంచిలి నియోజకవర్గం ప్రజలు సంక్షేమం వైపే మొగ్గు చూపుతున్నట్లు ప్రజానాడి ద్వారా తెలుస్తోంది. ఈ నియోజకవర్గం లో పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. సాలీనా లక్ష రూపాయలకు పైగా అందుకున్నవారే అధికం. వైసీపీ అధికారంలోకి రాకపోతే పెద్ద మొత్తంలో ఆదాయం పోతుందనే బెంగ లబ్దిదారులలో కనిపిస్తుంది. అలాగే చాలామంది నిరుపేదలకు జగనన్న ఇళ్ల లబ్దిదారుల సంఖ్య కూడా గణనీయంగా ఉంది. గూడు లేని తమకు నీడ కల్పించారనే విశ్వాసం వీరిలో కనిపిస్తుంది. కాగా అట్టహాసంగా విడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టో వీరిపై అంతగా ప్రభావం చూపనట్లుగా తెలుస్తోంది. చంద్రబాబు వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూడడం ఎందుకు? జగన్ బాబు ఇపుడు అందిస్తున్న సహాయం వదులుకోవడం ఎందుకన్న చర్చ మహిళలల్లో జరుగుతుంది. ఈ కారణంగా గ్రామాల్లో జనసేన చేపడుతున్న ప్రచారం ప్రజలను ఆకట్టుకోవడం లేదు. అలాగే



# మళ్లీ అమ్మేసి.. మింగేస్తారేమో!

## ఉద్యోగాలకు లక్షలకు లక్షలు వసూలు -గతంలో గంటా నిర్వాకంపై సర్వత్రా చర్చ

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** సింహాచలం దేవస్థానంలో దాదాపుగా 25 ఉద్యోగాలకు గాను 23 అమ్మేశారు..సబ్‌స్టేషన్‌లో ఉద్యోగాలనూ అమ్మేసి లక్షలకు లక్షలు కాజేశారు..ఇక.. ఎయిడెడ్ స్కూళ్ల టీచర్ పోస్టుల పేరుతో ఒకొక్కరి నుంచి రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వసూలు చేసి నిరుద్యోగులను బతుకులను రోడ్డునపడేశారు..ఇదీ.. గతంలో గంటా శ్రీనివాసరావు మంత్రిగా ఉన్న సమయంలో నిర్వాకం.. దీనిపైనే ప్రస్తుతం సర్వత్రా చర్చ నడుస్తోంది. భీమిలి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం, గతంలో ఎవరైతే ఈ ఉద్యోగాలు అమ్ముకున్నారో.. వారే మళ్లీ నియోజకవర్గంలో ప్రచారంలో మునిగిపోవడంతో ఈ చర్చ తెరపైకి వచ్చింది. వాస్తవానికి ఈ ఉద్యోగాల పేరుతో కోట్లాది రూపాయలు వసూలు చేశారన్న అపవాదు సాక్షాత్తూ గంటా శ్రీనివాసరావు సతీమణి శారదపైనే ఉన్నాయి. ఆమె.. ఈ వసూళ్ల పర్వం నడిపారనే ఆరోపణలు పెద్ద ఎత్తున అప్పట్లో వినిపించాయి. ప్రస్తుతం ఆమె ఈసారి భీమిలిలో ప్రచారం చేస్తుండడంతో.. మిగతా 2లో

## సచివాలయాలకు వెళ్ళకుండానే పించనులు

### జిల్లా కలక్టర్ ఎం. విజయ సునీత



పాడేరు, ఏప్రిల్ 30,మేజర్ న్యూస్: ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళికి లోబడి రాష్ట్ర ప్రభుత్వము జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి మే, జూన్ 2024 నెలల్లో సామాజిక భద్రతా పింఛనులు పంపిణీ చేయుట జరుగుతుందని జిల్లా కలక్టర్ ఎం. విజయ సునీత స్పష్టం చేశారు. జిల్లాలో 1,27,435 మంది సామాజిక భద్రతా పథకం క్రింద పింఛనులు పొందుతున్నారని, ఐతే ఏ ఒక్కరు కూడా పింఛనులు కోసం సచివాలయలకు వెళ్ళనవసరం లేదని జిల్లా కలక్టర్ తెలిపారు. ఇందులో 1,08,626 మంది పింఛనుదారులకు వారి వారి ఖాతాలకు జమచేయడం జరుగుతుందని మిగిలిన దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వీల్ చైర్, మంచానికే పరిమితం అయినవారు, డిబిటి పేమెంట్ రెజెక్ట్ అయినవారు తదితర 18,809 మందికి వారి ఇంటి వద్దకే వెళ్ళి పింఛనులు పంపిణీ చేయడం జరుగుతుందని కలక్టర్ వివరించారు.

## అభ్యర్థులు ప్రవర్తనా నియమావళిని పాటించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి

### నిబంధనలను వివరించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు



విజయనగరంబ్యూరో ఏప్రెల్ 30 :(మేజర్ న్యూస్): ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. ఎన్నికల ప్రక్రియ, నియమ నిబంధనలను, ఎన్నికల కోడ్‌పై అభ్యర్థులకు, వారి ప్రతినిధులకు కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు, ఎన్నికల సాధారణ పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా, వ్యయ పరిశీలకులు ప్రభాకర్ ప్రకాష్ రంజన్, ఆనంద్ కుమార్, ఆకాష్‌దీప్ పాల్గొని అభ్యర్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, ప్రతీ అభ్యర్ధి ఎన్నికల కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలని కోరారు. కోడ్ ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ రోజు నుంచి మే 7 వరకు ఇంటింటికీ ఓటర్ స్లిప్పుల పంపిణీని చేపట్టినట్టు తెలిపారు. ఈ స్లిప్పులతో పాటు ఓటర్ గైడ్లను కూడా అందజేస్తారని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎటువంటి పార్టీ గుర్తు గానీ, రంగు, పేరు లేకుండా మాత్రమే అనధికారికంగా ఓటరు స్లిప్పులను పంచుకోవచ్చునని సూచించారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల లోపల ఎక్కడా పార్టీ బూత్‌లను ఏర్పాటు చేయకూడదన్నారు. ఓటర్లను పోలింగ్ కేంద్రానికి తరలించడానికి వాహనాలను ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. డమ్మీ బ్యాలెట్ పత్రాలను ప్రచురించేటప్పుడు పాటించాల్సిన మిగతా 2లో

## సీఎం రమేష్ లాంటి వ్యక్తి గెలిస్తే ఢిల్లీలో చక్రం తిప్పుతారు

**- ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడతారు - ఎన్ డి ఏ కూటమి విజయం తధ్యం**

**- బీజేపీ జాతీయ నాయకురాలు ,సినీనటి ఖుష్బూ**



కశింకోట, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్ : రానున్న ఎన్నికలలో కేంద్రంలో ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బాటు,ఆంధ్రప్రదేశ్ లో కూడా టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి ప్రభుత్వమే విజయం సాధిస్తుందని బిజెపి జాతీయ నాయకురాలు,సినీ నటి ఖుష్బూ అన్నారు. మంగళవారం అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి కూటమి అభ్యర్థి సిఎం రమేష్ తో కలిసి కశింకోట లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖుష్బూ మాట్లాడుతూ ఇక్కడ ప్రజల స్పందన చూస్తుంటే ఉమ్మడి అభ్యర్థుల విజయం తధ్యమనిపిస్తోందన్నారు.కేంద్రంలో పలుకుబడి గల సిఎం రమేష్ వంటి వారిని ఇక్కడి నుంచి పార్లమెంట్ కు పంపిస్తే ఈ ప్రాంతం అద్భుతంగా అభివృద్ధిచెందుతుందని పేర్కొన్నారు. అందుకే పార్లమెంట్ కు సీఎం రమేష్ ను,అనకాపల్లి శాసనసభ ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.సీఎం మిగతా 2లో

## అవకాశమివ్వండి..అభివృద్ధి చూపిస్తా!



2లో

## పుష్ప శ్రీవాణి ప్రచార హోరు.. టీడీపీబేజారు..

### గెలుపు ధీమాలో కురుపాం వైఎస్సార్‌సీపీ క్యాడర్



(మన్యం జిల్లా ప్రతినిధి-మేజర్ న్యూస్)

రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయని, సీఎం జగన్మ మోహన్ రెడ్డి ప్రభుత్వం మరో మారు అధికారంలోకి రావడం ఖాయమని జగనన్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే అభ్యర్థుల గెలుపుకు బాటలు వేస్తాయని కురుపాం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి స్పష్టం చేశారు. మంగళవారం కురుపాం నియోజకవర్గ జిఎం వలస మండలం పరిధిలోని బిత్తరపాడు పరుసపాడు తదితర గ్రామాలలో విస్తృత పర్యటనలు జరిపి పార్టీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని చేపట్టి జగనన్న నవరత్నాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలతో ముచ్చటించారు. ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని నియోజకవర్గంలో ఎన్ని అభివృద్ధి పనులు రోడ్ల నిర్మాణాలు ఆసుపత్రులు అభివృద్ధి పాఠశాలల నాడు నేడు కార్యక్రమాల ద్వారా ఉన్నతితోపాటు వితంతు వికలాంగుల మిగతా 2లో

## తిరిగేది ఫ్యానే.. గెలిచేది జగనే

**- ఫ్యాను గాలిలో కూటమి అభ్యర్థుల గల్లంతు**

**- జగనన్నే ముఖ్యమంత్రి దాసన్నే మన ఎమ్మెల్యే**

**- రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్: డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య**



2లో

## జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ పార్టీ శ్రేణులు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు



అనకాపల్లి ఏప్రిల్ 30 , సూర్య ప్రతినిధి పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచా యతీ , ఉమ్మడి జీలా పంచాయతీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ,ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు అధ్వర్యంలో ముత్యాలమ్మ పాలెం పంచాయితీ 11వ వార్డు మెంబరు సూరాడ దేముడమ్మ ,సూరాడ అమ్మోరు ,కోవిరి అప్పలరాజు ,అర్జిల్లి బంగారి తదితరులు జనసేన పార్టీ లో చేరారు. ఈ మేరకు పెందుర్తి జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మిగతా 2లో

## బంకి నుంచి బలద వరకు రోడ్ షో

### కొత్తూరు మండలంలో ఎమ్మెల్యే శాంతి సుడిగాలి ప్రచారం



## గతంలో ఇచ్చిన హామీల మాటేంటని టిడిపిని నిలదీయండి

### మీ ఆడపడుచును ఆశీర్వదించండి

### విశాఖను రాజధానిగా చేసుకుందాం...పురోభివృద్ధి బాట పడదాం

### ఎస్.కోట కొత్త వలసలో బొత్స ఝాన్సీ, కడుబండి శ్రీనివాసరావు ప్రచారం



ఎస్ కోట,కొత్త వలస ఏప్రిల్ 30, **మేజర్‌న్యూస్:** పేదల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తూ, చెప్పిందే చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉత్తరాంధ్ర ప్రజలపై ఉందని శ్రీమతి బొత్సఝాన్సీ అన్నారు. అర్హతలుంటే చాలు, కులం, మతం, పార్టీ అన్న అంశాలను చూడకుండా గడప ముగింటకే అన్ని పథకాలను మిగతా 2లో

## పదవి నాకు అలంకారం కాదు ప్రజా సేవే ముఖ్యం

### భీమిలి వైసీపీ అభ్యర్థి అవంతి



6లో

## వైసీపీ సంక్షేమ పథకాలే విజయం చేకూరుస్తాయి

### వైసీపీ సంక్షేమ పథకాలే విజయం చేకూరుస్తాయి



## సినీతారలు, ప్రముఖ నేతల రాకతో గీతమ్మ శిబిరంలో సందడి

**అనకాపల్లి, కశింకోటల్లో ఖుష్బూ విస్తృత ప్రచారం**

**త్వరలో గిరిజన ప్రాంతాలకు ప్రధాని మోడీ, చంద్రబాబు, పవన్ రాక**

**కొత్తపల్లి గీతకు పెరుగుతున్న ప్రజాదరణ**

వివరాలు 6ట పేజీల్లో



## ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచిన కంబాల జోగులు



3లో

## వైసీపీ సంక్షేమ పథకాలే విజయం చేకూరుస్తాయి

విశాఖపట్నం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టో ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని, చేయగలిగే పథకాలే మ్యానిఫెస్టోలో పెట్టామని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. చంద్రబాబుది అబద్ధపు మేనిఫెస్టో అని, ప్రజలు నమ్మరని విమర్శించారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన వైసీపీ 2024 ఎన్నికల మ్యానిఫెస్టో కూడా తూచ తప్పకుండా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. 88వార్డు నాగేంద్ర కాలనీ ప్రాంతంలో వార్డు అధ్యక్షులు ఐతంశెట్టి రేణుక గోపాలకృష్ణ (గోపి), ఇంచార్జ్ దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలని ప్రజలతో కాసేపు ముచటించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డ్ లోను కూడా ప్రజలు వైయస్సార్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని గుర్తు చేశారు. వైసీపీ విజయం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు. 88 వ వార్డు టీడీపీ కీ అనుకూలమైన వార్డు అని, ఇక్కడ 14 వార్డుల్లో కంటే అత్యధిక ఓట్లు సాధిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో గత 19 నెలల్లో ఎంతో అభివృద్ధి చేశామని, సొంత నిధులతో పేద కుటుంబాలకు పెన్షన్లు, విద్య, వైద్యానికి నిధులు అందించినట్టు తెలిపారు. నియోజకవర్గం ప్రజలు చూపుతున్న ఆదరణ ఎప్పటికి మరచిపోలేనని అన్నారు. ప్రచార కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంకి నుండి బలద వరకు ఎమ్మెల్యే రోడ్ షో

### పలు గ్రామాల్లో ఎమ్మెల్యే శాంతికి ప్రజలు నీరాజనం.

కొత్తూరు ఏప్రిల్ 30(మేజర్ న్యూస్ ) పాతపట్నంనియోజకవర్గం కొత్తూరు మండలం లో ఎమ్మెల్యే రెడ్డిశాంతి చేపట్టిన రోడ్ షో కు పలు గ్రామాల్లో ప్రజలునీరాజనం పట్టారు. నామినేషన్ల ఘట్టం పూరైనా తర్వాత చేపట్టిన రోడ్ షో కు అనూహ్య స్పందనలభించింది. పాతపట్నం ప్రజలు మరోసారి తనకుఅవకాశం కల్పించి శాసన సభ కు పంపించాలనిఆమె విజ్ఞప్తి చేశారు. బంకి, పొనుటూరు, కుద్దిగాం,మాకవరం, కురిగాం, కౌసల్యపురం , బలద గ్రామాల్లోఆమె రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు యంపిపి సవర సావిత్రి, జడ్పిటిసి కామకభాగ్యవతి, సారిపల్లి ప్రసాదరావు, చింతాడ సూర్యనారాయణ, తోట నందకుమార్, గోగుల వర ప్రసాదరావు నాయుడు, బూర్లె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ తీర్థం పుచ్చకున్న వైసీపీ పార్టీ శ్రేణులు

(మొదటి పేజీ తరువాయి)

పంచకర్ల రమేష్ బాబు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీ లోకి వారిని ఆహ్వానించారు.ఈ సందర్భంగా పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు ఉంటుందని ,పార్టీ విజయానికి కృషి చేయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు ,కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, జనసేన సీనియర్ నాయకులు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు ,జనసేన మండల అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు ,రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు ,కోవిరి సోములు మరియు నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుందరపు వద్దు.. సంక్షేమమే ముద్దు

(మొదటి పేజీ తరువాయి)

తెలుగు దేశం పార్టీ కేడర్ చేపడుతున్న ప్రచారం కూడా మొక్కుబడిగానే సాగుతుంది. తెలుగు దేశం నియోజకవర్గం ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు కు టిక్కెట్ దక్కకపోవడాన్ని ఇప్పటికీ దేశం శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. అలాగే సుందరపు ను గెలిపిస్తే నియోజకవర్గంలో పాతుకుపోతారనే బెంగ దేశం నాయకులలో కనిపిస్తుంది. అందుకే ప్రచారం లో సుందరపు పక్కన నిలుచుని చేతులు ఊపుతున్నారు తప్ప చేతలు మాత్రం కనిపించడం లేదని తెలుస్తోంది. అలాగే సుందరపు కొందరిని మాత్రమే సంతృప్తి పరచడం మరి కొందరిలో ఆగ్రహం తెప్పించింది. ఇటువంటి అసంతృప్తి వాదులు లోపాయికారీ గా కన్నబాబు కు మద్దతు పలుకుతుండడం వైసీపీ కి లాభించే అంశంగా చెప్పవచ్చు. కాగా ఎన్నికల ముందు యాక్టివ్ గా ఉండే చిరు, పవన్ అభిమానులు ఇపుడు స్తబ్దుగా ఉండడం విశేషం. వాస్తవానికి నియోజకవర్గంలో జనసేనకు చెప్పుకోదగ్గ కేడర్ లేదు. ఒకొక్క గ్రామంలో జనసేన కార్యకర్తలు పదిమంది ఉంటే పవన్ అభిమానులు సుమారు 50 మందికి పైగా ఉంటారు. పవన్ అభిమానులను సుందరపు ఏ దశలోనూ పట్టించుకోలేదని వీరంతా ఆగ్రహం తో ఉన్నట్లు భోగట్టా. మరోవైపు బీజేపీ శ్రేణులది ఇదే తంతు. వీరు సీఎం రమేష్ గురించి ప్రచారం చేస్తున్నారు తప్ప సుందరపును పట్టించుకోవడం లేదు. ఇద్దరు, ముగ్గురు బీజేపీ నాయకులు మాత్రం సుందరపుతో మొక్కుబడిగా తిరుగుతున్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులకు ఇస్తున్న గౌరవం సుందరపు మాకు ఇవ్వడం లేదు కానీ మోదీని తిరిగి అధికారంలోకి తేవాలని, సీఎం రమేష్ ను గెలిపించాలనే ధ్యేయం తో పని చేస్తున్నామని ఒక బీజేపీ సీనియర్ నాయకుడు చెప్పడం విశేషం. జనసేనలో ఇన్ని లోపాలు ఉండగా అత్యధిక మెజారిటీతో గెలుస్తానని సుందరపు చెబుతుండడం హాస్యాస్పదంగా ఉందని కూటమి నాయకులు చెబుతుండడం కొసమెరుపు.

## మళ్లీ అమ్మేసి.. మింగేస్తారేమో!

(మొదటి పేజీ తరువాయి)

జనం ముక్కున వేలేసుకుంటున్నారు.

ఎయిడెడ్ టీచర్ల పేరుతో దోపిడీ..

గతంలో గంటా శ్రీనివాసరావు విద్యాశాఖామంత్రిగా ఉన్న సమయంలో ఎయిడెడ్ టీచర్ల పోస్టుల భర్తీ కోసం నిరుద్యోగుల నుంచి భారీ దోపిడీకి పాల్పడ్డారన్నది బహిరంగ రహస్యమే. ఒకొక్కరి నుంచి రూ.10 లక్షలు, రూ.15 లక్షలు వసూలు చేశారని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. అయితే అవి భర్తీ చేయలేదు. అలాగని డబ్బులు కూడా వెనక్కి తిరిగి ఇవ్వలేదన్న విమర్శలున్నాయి. దీనిపై డబ్బులు కట్టినవారంతా గంటా ఇంటి చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. రెక్కాడితే గాని పొట్టనిండని ఎంతో మంది అభాగ్యులు.. ఉద్యోగం వస్తుందన్న ఆశతో అలా డబ్బులు కట్టి రోడ్డున పాలయ్యారు. అయినా అటు గంటా కుటుంబం కరగలేదు. ఒక్క రూపాయి కూడా తిరిగి ఇవ్వలేదని ప్రస్తుతం అనేక మంది లబోదిబోమంటున్నారు. ఇక.. సింహాచలం దేవస్థానంలో ఒక్కో ఉద్యోగానికి రూ.3 లక్షలు చొప్పున సుమారు 23 ఉద్యోగాలు, సింహాచలం సబ్ స్టేషన్‌లో నియామకాలకు ఒకొక్కరి నుంచి రూ.6 లక్షలు చొప్పున సుమారుగా 40 ఉద్యోగాలు అమ్మేశారన్న ఆరోపణలు ఉన్నాయి. భీమిలి నియోజకవర్గంలో గంటా పరివారం ప్రచారం చేస్తుంటే.. ఇప్పుడే ఈ ఆరోపణలపైనే చర్చించుకుంటున్నారు. మళ్లీ వస్తే ఇంకెన్ని ఉద్యోగాలు అమ్మేస్తారో.. ఎంత మందిని రోడ్డున పడేస్తారోనని నియోజకవర్గం ఘుల్లుమంటోంది.

## అవకాశమివ్వండి.. అభివృద్ధి చూపిస్తా!

విశాఖపట్నం, ఏప్రిల్ 30, : తనకో అవకాశం ఇస్తే దక్షిణ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ అభ్యర్థించారు. మంగళవారం ఆయన రజక వీది, పండావీధిలో ఓం రజక సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ ఐదేళ్లలో దక్షిణ నియోజకవర్గంలో జరిగింది శూన్యమని, ఇప్పటికీ ప్రజలు కాలుష్య కారకాలతో విసిగిపోయారని గుర్తు చేశారు. రోడ్లు, డ్రెయినేజీలు ఇంకా అలాగే ఉన్నాయన్నారు. పాతబస్తీ వాసుల సమస్యలు అలాగే ఉండిపోయాయయన్నారు. వ్యాపారస్తుల ఇబ్బందులు తీరలేదన్నారు. అభివృద్ధి అంటే కేవలం డబ్బుల పంపిణీయే కాదని, అన్ని వర్గాలూ సంతోషంగా ఉండడమేనన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే కేంద్ర పథకాలూ వర్తిస్తాయని, కేంద్రం నుంచి నిధులు వరదలా వస్తాయన్నారు. తనను ఎమ్మెల్యేగా గాజుగ్లాసుపైనా, శ్రీభరత్‌ను ఎంపీగా సైకిల్ గుర్తుపైనా ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వంశీ కోరారు.

# గతంలో ఇచ్చిన హామీల మాటేంటని టిడిపిని నిలదీయండి

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తున్న వైయస్ఆర్ సి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని ఆమె అన్నారు. శృంగవరపు కోట అసెంబ్లీ అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు తో కలిసి మంగళవారం నాడు కొత్త వలసలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గతంలో రెండు సార్లు ఎంపిగా గెలిచిన తాను విశాఖ అభివృద్ధికి దోహదపడే అనేక అంశాలపై పార్లమెంటులో లేవనెత్తానని, ఇప్పుడు ఇదే ప్రాంతానికి ఎంపిగా ఎన్నుకుంటే, సమస్యల పరిష్కారంతోపాటు, కేంద్రం నుంచి రావాల్సిన పథకాలన్నిటిని రాబట్టి విశాఖ సర్వతోముఖాభివృద్ధికి తద్వారా ఉత్తరాంధ్ర వికాసానికి కట్టుబడి ఉంటానని భరోసా ఇచ్చారు. ఇంతకాలం తన మెట్టినిల్లైన విజయనగరం నుంచి ప్రజా సేవ చేశానని, ఇప్పుడు పుట్టినిల్లైన విశాఖ కు సేవ చేసే అవకాశం వైయస్ జగన్ మోహన్ రెడ్డిగారు కల్పించారని అన్నారు. ఆడపడుచుగా తనను ఆదరించి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పేదవాడికి పెత్తందారు కు మధ్య జరుగుతున్న పోరులో పేదల పక్షాన నిలిచిన జగన్ కు అండగా ఉండాలని కోరారు. కొత్త వలస గ్రామ అభివృద్ధికి , రైల్వే లైన్, రోడ్ల నిర్మాణం తదితర వాటి నిమిత్తం గతంలో తాను చేసిన కృషిని ఝాన్సీ వివరించారు.గతంలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని తెలుగుదేశం పార్టీ వారిని నిలదీయాలని పిలుపునిచ్చారు. గతంలో మోసం చేసి ఇప్పుడు కొత్తవాటితో ఎందుకు వస్తున్నారని ప్రశ్నించాలన్నారు. ఎన్నికలనగానే ఏవో కట్టుకథలు చెపుతూ మనముందుకు వచ్చి, ఎన్నికలవ్వగానే మొహం కూడా చూడని విపక్షాలను విశ్వసించవద్దని ఆమె అన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డిగారు, ఆచరణలో చేసి చూపించే అంశాలనే మానిఫెస్టోలో పొందుపరిచారని , కొత్తగా ఎన్నో అంశాలను చేర్చారన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా నవరత్నాల పథకాల వర్తింపు, లారీ డ్రైవర్లకు కూడా వాహనమిత్ర వర్తింపు, వారికి ప్రమాద బీమా పదిలక్షలకు పెంపు, 3 లక్షల వరకు సున్నా వడ్డీ రుణాలు వంటి అంశాలను బొత్స ఝాన్సీ వివరించారు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి లమరోసారి గెలిపించుకుంటే, విశాఖ పరిపాలనా రాజధాని అవుతుందని, లక్ష కోట్ల రూపాయలతో ప్రతిపాదించిన విజన్ విశాఖ ప్రాజెక్టుతో రోడ్లు, పోర్టులు, ఫ్లైఓవర్లు, తదితర మౌలిక వసతుల ఏర్పడి విశాఖలో అనేక కొత్త సంస్థలు వస్తాయని అది ఈ ప్రాంత వాసుల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను గణనీయంగా పెంచేందుకు దోహదం చేస్తుందని ఇటువంటి మంచి అవకాశాన్ని ఉత్తరాంధ్ర ప్రజలందరూ అందిపుచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రతినిత్యం ప్రజల మధ్యనే ఉంటూ, ఎవరు పిలిచినా పలికే కడుబండి శ్రీనివాస రావును అసెంబ్లీకి, లోకసభకు తనను గెలిపించి పంపించాలని బొత్స ఝాన్సీ కోరారు.కార్యక్రమం లో ఎస్ కోట పరిశీలకులు తైనాల విజయ్ కుమార్, డీసీసీబీ చైర్మన్ వెచలపుచిన రామునాయుడు వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు జడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, ఎంపీపీ ఎన్ గోపెమ్మ %వఇ% ఎంపీపీ శివ,, సర్పంచ్ రామస్వామి పాల్గొన్నారు

# పుష్ప శ్రీవాణి ప్రచార హోరు.. టీడీపీబేజారు..

(మొదటి పేజీ తరువాయి)

వృద్ధాప్య పెన్షన్ల పంపిణీ తదితరాలు నియోజకవర్గంలో వంద శాతం నెరవేర్చినట్లు గుర్తు చేశారు. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తేవడం జరిగిందని వాలంటీర్ల వ్యవస్థతో పింఛన్లు పథకాలు ఇంటి వద్దకే లబ్ధిదారులకు అందించడం జరిగిందని ఇదంతా సీఎం జగన్ ఆలోచన భాగమైందని అన్నారు. ప్రచార కార్యక్రమం మధ్యలో మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ తన అభిప్రాయాలను పంచుకున్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రతిపక్షం ఉండి నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయడంతో పాటు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం అయినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని మారుమూల గిరిజన తండాలతోపాటు మైదాన ప్రాంతాల ప్రజల ఆకాంక్షలు అవసరాలు స్వయంగా తెలుసుకున్నానని అధికారపక్షంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసినట్లు స్పష్టం చేశారు. అందులో భాగంగానే ప్రతి మారుమూల గిరిజన గ్రామానికి తారు రోడ్లు గ్రామాలలో సిసి రోడ్లు కాలువలు తాగునీటి సౌకర్యం అందుబాటులోకి తెచ్చినట్లు పెద్ద ఎత్తున వైద్య రంగ సేవలు విస్తరింపజేసినట్లు నాడు నేడు కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రుల అభివృద్ధితోపాటు పూర్తి స్థాయిలో సిబ్బంది నియమకానికి కట్టుబడి ముందుకుపోయినట్లు గుర్తు చేశారు. విద్యారంగా అభివృద్ధిలో భాగంగా ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం ఏకలవ్య పాఠశాల భవన నిర్మాణాలు ఎన్నో ఆశ్రమ పాఠశాలలో ఉన్నతికి తగిన నిధులు కేటాయించి రాష్ట్రంలోనే కృపా నియోజకవర్గ విద్యార్థులు అన్ని రంగాలలో అగ్రహారం గా ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు నియోజకవర్గ విద్యార్థుల ప్రగతి తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని గతంలో నియోజకవర్గంలో నుండి ఇతర దేశాలకు ఎంపికైన విషయాన్ని గుర్తు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నియోజకవర్గానికి ప్రజలకు మేలు చేశానని భావిస్తేనే ఓటు వేయండని అడుగుతున్నట్లు దాని వెనుక దాగిన ప్రజాసేవ గుర్తించాలని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ నడయాడిన బాటలోనే ధైర్యంగా ముందుకు వెళ్తున్నామని నియోజకవర్గంలో గిరిజన మైదాన ప్రాంతాలలో ప్రచారానికి వెళుతుంటే ప్రజలు వచ్చి జగన్ సంక్షేమ పథకాలు గుర్తు చేసి మద్దతు ఇస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తారని నమ్మకం తనకు ఉందన్నారు. కూటమి పార్టీ తరఫున నేతలు ఎన్ని పన్నాగాలు పన్నిన ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్షం ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. పుష్ప శ్రీవాణి ప్రచారానికి ప్రజల్లో మద్దతు చూసి కూటమి నేతలు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ బెజాలు చెందుతుందని ఆక్షేపించారు. గిరిజన కుటుంబాలు తన వెంట ఉంటూ మద్దతు పలుకుతుండడం గత 10 ఏళ్ళుగా వారి పట్ల తన సేవాగుణం సంక్షేమ పథకాల వర్తించే కారణమని గత మెజారిటీ తగ్గకుండా గెలుస్తామని ముగింపు ఇచ్చారు. కార్యక్రమంలో ఆమెతోపాటు మండల పార్టీ అధ్యక్షులు జడ్పిటిసి ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

### శత్రువునైన ప్రేమించే గొప్ప మనసున్న

## మనిషి ధర్మాన కృష్ణదాస్

### మాటలుతో కాదు... చేతలుతో చేసి చూపించిన దమ్మున్న నాయకుడు దాసన్న



**జలుమూరు, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం అల్లాడపేట గ్రామస్తులు దాసన్నకు జన నీరాజనం పలికారు.. అభిమాన వర్షం కురిపించారు.. మహిళలు భారీ ఎత్తున దాసన్న వెంట నడుస్తూ స్వార్థ పరులు పార్టీలు మారినా మేము మీ వెంట ఉన్నాం అంటూ అడుగులో అడుగు కలిపారు. ఇంటింటా నుదుట కుంకుమ తిలకాలు కర్పూర హారతులతో ముంచెత్తారు. వీధులన్నీ జనాలతో నిండిపోయాయి. అల్లాడపేట గ్రామస్తులు దాసన్నకు ఘన స్వాగతం పలికారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, ధర్మాన రామ్ దాస్, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, పిఎ సిఎస్ అధ్యక్షులు మొజ్జాడ శ్యామలరావు, సర్పంచ్ కళ్యణం శ్రీనివాసరావు తోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరిగేది ఫ్యానే.. గెలిచేది జగనే

నరసన్నపేట ఏప్రిల్ 30 (మేజర్ న్యూస్):రానున్న ఎన్నికల్లో బలంగా తిరిగేది ఫ్యానేనని, ప్రజా ఓటుతో తిప్పే ఫ్యాన్ గాలిలో కూటమి అభ్యర్థులు ఎగిరి గల్లంతవుతారని,మాయ మాటలు పొల్లు మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని, మంచి చేసిన జగనన్న వైపు ప్రజలందరూ ఫిక్స్ అయిపోయారని, పేద ప్రజలఅభివృద్ధికి సంక్షేమానికి జగనన్నే ముఖ్యమంత్రి కావాలని రాష్ట్రమంతామళ్లీ ఎదురు చూస్తుందని, పేదలకు, పెత్తందారులకు జరుగుతున్న ఎన్నికల్లో గెలిచేది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినని రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పేర్కొన్నారు. నరసన్నపేట మండలం దూకులపాడు, బాలసీమ పంచాయతీల్లో మంగళవారం ఉదయం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రానున్న ఎన్నికలు మంచికి, చెడుకి.. ధర్మానికి, అధర్మానికి... పేదలకు, పెత్తందారులు కు... జరుగుతున్న ఎన్నికలని... పేదల పక్షాన నిలబడి పోరాడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని మళ్ళీ గెలిపించాలని కోరారు. ప్రజలందరూ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి జగనన్న సంక్షేమ పాలనకు జై కొట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా దూకులపాడు, బసివలస గ్రామాల్లో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్యకు ఘనంగా స్వాగతం పలికారు.భారీ ఎత్తున బాణ సంచాల కాలుస్తూ... యువ నాయకులకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. నుదుట కుంకుమలు , కర్పూర హారతులు పట్టారు.. ప్రచారంలో అత్యధిక సంఖ్యలో మహిళలు, యువకులు,గ్రామస్తులు పాల్గొని ప్రచారానికి బాసటగా నిలిచారు. ప్రతి ఒక్కరు కూడా రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి నాన్న ధర్మాన కృష్ణ దాస్ తోపాటు, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ ను కూడా ఈసారి మనం కచ్చితంగా గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ చింతు రామారావు, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బగ్గు రమణయ్య, స్థానిక సర్పంచ్ అల్లు అసిరినాయుడు , ఆరంగి శ్రీనివాసరావు,యువజన విభాగం అధ్యక్షుడు పాగోటి గోవిందరావు, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి బార్ల వేణుగోపాలరావు, జేసీ ఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, అటవీ శాఖ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు యాబాజి రమేష్, మహిళా అధ్యక్షురాలు పుట్టా ఆదిలక్ష్మి,తోపాటు స్థానిక పెద్దలు, మండల సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### చల్లవానిపేట జంక్షన్‌లో ఫ్లయింగ్

## సర్వైలెన్స్ టీమ్ ముమ్మర తనిఖీలు



**జలుమూరు, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం చల్లవానిపేట జంక్షన్లో జలుమూరు మండల రెవెన్యూ, పోలీసు వ్యవస్థ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ సర్వైలెన్స్ టీమ్ ముమ్మరముగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఎన్నికలు నిబంధన నేపథ్యంలో మోటార్ బైకులు, కార్లు, పలు వాహనాలు, తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు.

# విశాఖ నుంచి 134 మంది పోటీ!

134 మంది అభ్యర్థులు పోటీలో ఉంటున్నారని తెలిపారు. మే 13న జరిగే పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, అందుకు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు పోలింగ్ పర్శనల్, మైక్రో అబ్జర్వర్లకు సంబంధించి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల పరిశీలకుల సమక్షంలో నిర్వహించామని వెల్లడించారు.జాయింట్ పోలీసు కమిషనర్ ఎన్. ఫక్కీరప్పతో కలిసి మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో విలేకరుల సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేస్తున్నామని దానిలో భాగంగా ఇప్పటి వరకు వస్తు, ధన రూపేణా రూ.13.41 కోట్ల నగదును జప్తు చేశామని తెలిపారు. నియమావళి ఉల్లంఘనకు సంబంధించి 82 ఘటనల్లో కేసులు నమోదు చేశామని, నిబంధనలు అతిక్రమించిన 71 ఉద్యోగులపై చర్యలు తీసుకున్నామని, 28 మందిపై ఎఫ్.ఐ.ఆర్.లు నమోదు చేశామని వివరించారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన ఘటనల్లో రాజకీయ పార్టీలపై 54 ఎఫ్.ఐ.ఆర్.లు నమోదు చేశామన్నారు. కంప్లైంట్ రిడ్రెస్సల్ సెల్ ద్వారా సాధారణ పౌరులకు సంబంధించిన 61 కేసుల్లో 57 కేసులను పరిష్కరించామని, నాలుగు పెండింగ్ లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. సింగిల్ విండో డెస్కు ద్వారా 351 దరఖాస్తులు రాగా 276కి నిర్ణీత కాలంలో అనుమతులు జారీ చేశామని, 53 ఇతర అంశాలకు సంబంధించినవి అని, మిగిలినవి పురోగతిలో ఉన్నాయని వివరించారు.

మే 7, 8 , 9వ తేదీల్లో హెూం ఓటింగ్...!

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో 85 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు, 40 శాతం అంగవైకల్యం పైబడిన వారికి మే నెల 7 , 8వ తేదీల్లో హెూం ఓటింగ్ నిర్వహిస్తామని, ఒక వేళ ఆ రెండు తేదీల్లో ఎవరైనా మిగిలిపోతే మే 9వ తేదీన మరొకసారి అవకాశం కల్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 1,523 మంది హెూం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు. ఏడుగురు సభ్యులతో కూడిన అధికార బృందం ఈ ప్రక్రియను నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

మే 5, 6, 7, 8వ తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

ఎన్నికల విధుల్లో భాగస్వామ్యమయ్యే అధికారులకు, సిబ్బందికి మే నెల 5, 6, 7వ తేదీల్లో ఆంధ్రా యూనివర్శిటీలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఉంటుందని తెలిపారు. మే నెల 7, 8 తేదీల్లో పోలీసు, రవాణా, ఇతర ఎసెన్సియల్ సర్వీసెస్ విభాగాలకు చెందిన వారికి పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా ఓటింగ్ ఉంటుందని స్పష్టం చేశారు. మొత్తం 11,221 మంది దరఖాస్తు చేసుకున్నారని, సంబంధిత ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. ఈ జిల్లాలో పని చేస్తున్న వారి కోసం, ఇతర జిల్లాలకు చెంది ఇక్కడ పని చేస్తున్న వారి (5,626 మంది) కోసం ఏయూలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు.

ఇదిలా ఉండగా ఏప్రిల్ 25వ తేదీ నాటికి జిల్లాలో 20,12,373 మంది ఓటర్లు నమోదయ్యారని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున తెలిపారు. పోలీసు జాయింట్ కమిషనర్ పోలీసు విభాగం తరపున జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. జిల్లాలో ఐదు చెక్ పోస్టుల ద్వారా నిత్యం తనిఖీలు చేస్తున్నామని, సుమారు ఆరు వేల మంది పోలీసులు ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అవుతున్నారని పేర్కొన్నారు.

## ఎండలో నుంచి వచ్చిన వెంటనే విశ్రమించాలి

### జేవివి ఆధ్వర్యంలో చలివేంద్రం



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** ఎండలో నుంచి వచ్చిన వెంటనే 10 నిమిషాలు విశ్రమించిన తర్వాత చల్లటి పానీయాలను త్రాగాలని జనవిజ్ఞాన వేదిక జాతీయ గౌరవాధ్యక్షులు డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి సూచించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సోమవారం బొబ్బాదిపేటలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రధానంగా ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయట తిరగకుండా ఇంటికి పరిమితం అవ్వాలని, అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే తలకు ఎండ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు శరీరంపై కాటన్ వస్త్రాలను ధరించడం మంచిదన్నారు.అదేవిధంగా ఎండలో తిరిగి వచ్చిన వెంటనే ఎటువంటి చల్లటి పానీయాలు తీసుకోకుండా 10 నుంచి 15 నిమిషాల పాటు విశ్రమించిన తర్వాత మంచినీరు,మజ్జిగ,బార్లీ, గ్లూకోస్ వంటి ద్రవాలను తీసుకోవాలే తప్ప కూల్ డ్రింక్స్, సోడాలను త్రాగకూడదని తెలిపారు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లని ద్రవాలను తాగడం వలన లేదా చన్నీటితో స్నానం చేయడం వలన మెదడుపై తీవ్ర ప్రభావం చూపించి అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు.వృద్ధులు,చిన్నపిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని,వారిని ఎండలో తిప్పకుండా ఇంటికే పరిమితం చేయడం శ్రేయస్కరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్, జేవివి జాతీయ విద్యా విభాగం కన్వీనర్ డాక్టర్ ఏవి రాజశేఖర్, సమతా విభాగం రాష్ట్ర కన్వీనర్ సుజాత, నగర అధ్యక్ష, కార్యదర్శులు షిణగం శివాజీ, పి. షణ్ముఖరావు, జెవివి నాయకులు జనార్ధనరావు, సుంకర సూర్యనారాయణ, సీరాపు శ్రీను, దప్పు శ్రీను, వెంపాడాపు నారాయణ రావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు ప్రవర్తనా నియమావళిని పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనలను వివరించారు. అంధులకోసం బ్రెయిలీలో కూడా నమూనా బ్యాలెట్ పత్రాలను పోలింగ్ బూత్‌లవద్ద ఉంచుతామన్నారు. రాజకీయ పార్టీల సమక్షంలో ఇవిఎంలను ర్యాండమైజేషన్ ద్వారా ఇప్పటికే నియోజకవర్గాలకు కేటాయించడం జరిగిందని, మే 1న రెండో ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్, ఆబ్‌సెంటీ ఓటింగ్ ప్రక్రియలను వివరించారు. హెూమ్ ఓటింగ్‌కి ఇంటింటికీ వెళ్లేటప్పుడు అభ్యర్థుల ఏజెంట్లను కూడా అనుమతిస్తామని తెలిపారు. పోలింగ్ ఏజెంట్స్ తమతోపాటు తప్పనిసరిగా ఎపిక్ కార్డులను తీసుకురావాలని స్పష్టం చేశారు. పత్రికలు, టివిల్లో ఎన్నికల ప్రచార ప్రకటనలకు ఎంసిఎంసి నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పెయిడ్ న్యూస్‌ను అభ్యర్థుల ఖాతాలో ఖర్చుగా రాయడం జరుగుతుందని చెప్పారు. ప్రచారంలో వ్యక్తిగత దూషణలు చేయకూడదని, కించపరిచేలా మాట్లాడకూడదని అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను, జంతువులను ప్రచారంలో వాడకూడదని చెప్పారు. మే 11వ తేదీ సాయంత్రం నుంచీ నిబంధనలు మరింత కఠినంగా ఉంటాయని, ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో 144 సెక్షన్ అమలు చేయబడుతుందని, ఇతర నియోజకవర్గాలకు చెందిన వ్యక్తులు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. సాధారణ పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ మాట్లాడుతూ, జిల్లాలో స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే, చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఉల్లంఘనలపై సి-విజిల్ లేదా ఇతర మార్గాల ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. ఏమైనా ఫిర్యాదులుంటే ఆర్ఓలకు గానీ లేదా నేరుగా తమకు గానీ ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఇవిఎంలపై ఎటువంటి అపోహలు వద్దని, వాటిని ట్యాంపరింగ్ చేయడం సాధ్యం కాదని ఇప్పటికే నిరూపణ అయ్యిందని, న్యాయస్థానం కూడా నిర్ధారించిందని తెలిపారు. అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన నియమ నిబంధనలను వ్యయ పరిశీలకులు ప్రభాకర్ ప్రకాష్ రంజన్, ఆనంద్ కుమార్, ఆకాష్‌దీప్ వివరించారు. అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థులు రూ.40 లక్షలు, పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థులు రూ.95 లక్షలు వరకు ఖర్చు చేయవచ్చునని తెలిపారు. పోటీ చేసే ప్రతీ అభ్యర్థి తమ ఎన్నికల ఖర్చు వివరాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, ట్రైనింగ్స్ నోడల్ ఆఫీసర్ సుధాకరరావు, రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం ప్రముఖ జ్యోతిష్య వాస్తు సిద్ధాంతి ఉపద్రష్ట వెంకట వరప్రసాద్ జ్యోతి ప్రజ్వలనతో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం జరిగింది. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని అన్నారని, ఆ మాటను తూచ తప్పకుండా ఈ కమిటీ సభ్యులు పాటించి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. మెగా వైద్య శిబిరంలో ఎముకలు మరియు కీళ్ల వ్యాధుల నిపుణులు డాక్టర్ ఎం.ప్రవీణ్ కుమార్, గుండె జబ్బులు,షుగర్,బి.పి నిపుణులు డాక్టర్ ఏ.వివేక్ పర్యవేక్షణలో రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. సుమారు 200 మంది రోగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు చైర్మన్ పెంటపాటి ముత్యాలు, దేవాలయం చైర్మన్ విజయరామయ్యా, కన్వీనర్ కామరాజు పాల్గొన్నారు.

# సీఎం రమేష్ లాంటి వ్యక్తి గెలిస్తే ఢిల్లీలో చక్రం తిప్పుతారు

(మొదటి పేజీ తరువాయి)

రమేష్ మాట్లాడుతూ ఖుష్బూ వంటి జాతీయ నాయకురాలు ఇక్కడకు వచ్చి ప్రచారం చేయడం సంతోషకరమని అన్నారు.గత ఐదేళ్ల కాలంలో వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలయ్యిందని విమర్శించారు. అందుకే రాష్ట్రం తిరిగి అభివృధిపథంలో పయనించాలంటే ఈ ఎన్నికల లో ఎన్డీయే ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

# ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచిన కంబాల జోగులు

### ఎండను సైతం లెక్కచేయకుండా గ్రామాల్లో విస్తృత పర్యటన



పాయకరావుపేట, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు స్పీడ్ పెంచారు,ఎండలు సైతం లెక్కచేయకుండా గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.మంగళవారం ఉదయం 6 గంటల నుంచే కంబాల మండలంలోని వెంకట నగరం,రాజానగరం గ్రామాల్లో పర్యటించి ప్రతి గడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థినైన తనని,ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడును బంపర్ మెజార్టీతో గెలిపించవలసిందిగా గ్రామస్తులను అభ్యర్థించారు.ప్రజా సంక్షేమ పాలన కావాలంటే మరలా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన కర్తవ్యం మనఅందరి పైన ఉందని కంబాల తెలిపారు. అనంతరం వెంకటనగరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇతర పార్టీల నుంచి భారీగా వైసీపీలో చేరారు.ఈ సందర్భంగా కంబాల వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.చోడిపిల్లి శ్రీనివాస మాట్లాడుతూ వెంకటనగరం గ్రామంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక 75 ఇంటి స్థలాలు మంజూరు కాగా వాటిలో పక్క గృహాలను నిర్మించి నిరుపేదలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, జడ్పిటిసి లంకా సూర్యనారాయణ,కోడా కోటేశ్వరరావు,కొంతం నరేష్, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ కొంకిపూడి రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీ విజయానికి కృషి చెయ్యండి



మద్రిపాలెం, ఏప్రిల్ 30 మేజర్‌న్యూస్: విశాఖ లోక్ సభ నియోజకవర్గం ఎం.పీ అభ్యర్థినీ బొత్స ఝాన్సీ లక్ష్మి, విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ ల విజయాన్ని కాంక్షిస్తూ విశాఖ 41 వ వార్డు జ్ఞానాపురం లో వైసీపీ ప్రచార కమిటీ సభ్యులు రావులపల్లి, సోషల్ మీడియా కన్వీనర్ నీలి ఉదయ్ తో కలిసి వడిచర్ల వీధుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ వైసీపీ విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీ, సోషల్ మీడియా కన్వీనర్ నీలి ఉదయ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించి, వారి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, ఆయనపై గౌరవంతో ప్రతి వార్డులో విశేషా ఆదరణ లభిస్తుందని అన్నారు. ఈ సంధర్భంగా వైసీపీ ప్రభుత్వ విజయాలను, మేనిఫెస్టో గురించి గృహస్థులకు వివరించారు. అలాగే జే.సి.ఎస్ అర్బన్ క్లస్టర్ ఇంచార్జ్ కోడిగుడ్ల శ్రీధర్ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కడుపుకొట్ల లియోజిరావు, దులిసి లక్ష్మి టీచర్, దాలిబాని మధు, గొలగాని కిరణ్ కుమార్, పాత్రపల్లి సునీల్, కంది మహారాజా, బళ్ళంకి రాజు (సర్పంచ్) తదితరులు పాల్గొన్నారు

# పశ్చిమలో జోరుగా వైసీపీ ప్రచారం

### 89 వ వార్డులో ఆడారి ఆనంద్ కుమార్ విస్తృత పర్యటన...



మద్రిపాలెం,ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్: ఎన్నికలు దగ్గర పడుతుండడంతో పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచారం జోరుగా జరుగు తుంది. ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ కుమార్ విజయమే లక్ష్యంగా నియోజకవర్గం మొత్తం ప్రచారం సాగిస్తున్నారు. ఆయా వార్డులను తిరుగుతున్న ఆయనకు స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. అడుగడుగునా జనం నీరాజనాలు అందుకుంటున్నారు. ఈ మేరకు మంగళవారం 89 వ వార్డు పరిధి నాగేంద్ర కాలనీ లో వార్డు అధ్యక్షులు ఐతంశెట్టి రేణుక గోపాలక్రిష్ణ (గోపి), వార్డు ఇంచార్జ్ దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు . ఇప్పటికే అనేక వార్డుల్లో అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే గా గెలిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి గా నాకు , ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లను ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి అభ్యర్థుల మాయ మాటలను నమ్మొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్ల శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ గేదెల మురళీకృష్ణ పిఎసిఎస్ చైర్మన్ ఆళ్ల పైడ్రాజు, మాజీ కార్పొరేటర్ ఐతం శెట్టి కోటి, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీలో చేరిన మోసా అప్పలరాజు.



పాయకరావుపేట ఏప్రిల్ 30 మేజర్ న్యూస్: బిజెపి పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల మత్స్యకార అధ్యక్షుడు మోసా అప్పలరాజు ఇటీవలే బిజెపి పార్టీకి రాజీనామా చేశారు.అనంతరం మంగళవారం వెంకటనగరం గ్రామంలో జరిగిన వైసిపి సమావేశంలో కంబాల జోగులు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కంబాల,మోసా అప్పలరాజుకు వైసిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ వైసీపీ పార్టీ విధి విధానాలు నచ్చి వైసీపీ పార్టీలో చేరినట్లు తెలిపారు.మత్స్యకారుల అభివృద్ధి ఒక్క వైసిపి పార్టీతోనే సాధ్యమని తెలిపారు.మూడుసార్లు రికార్డ్ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన కంబాల జోగులు లాంటి మంచి వ్యక్తి ఇక్కడ పోటీ చేయడం మన అందరి అదృష్టమని అన్నారు.మత్స్యకారులంతా కష్టపడి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నాలుగోసారి భారీ మెజార్టీతో కంబాల జోగులను గెలిపించుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు,రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాస్,కోడా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలలో అభ్యర్థులు నైతిక విలువలు పాటించాలి

### సాదారణ పరిశీలకులు కె. వివేకానందన్



పాడేరు, ఏప్రిల్ 30ఎమేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో అభ్యర్థులు నైతిక విలువలు పాటించి, నిజాయితీగా వ్యవహరించాలని సాదారణ పరిశీలకులు కె. వివేకానందన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అరకు అసెంబ్లీ నియోజక వర్గం, పాడేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన పోలింగ్ ఏజెంట్లుతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చ తప్పకుండా పాటించాలని చెప్పారు. సజావుగా ఎన్నికలు నిర్వహించడానికి అందరూ సహకరించాలని సూచించారు.ఖర్చులను కచ్చితంగా నమోదు చేయాలని వ్యయ పరిశీలకులు పంకజ్ సింగ్' అన్నారు. ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థులు ఖర్చులను కచ్చితంగా రిజిష్టర్లలో నమోదు చేయాలని స్పష్టం చేసారు. రోజు వారీ వ్యయాలను సంబంధిత రిజిష్టరులో నమోదు చేయాలని చెప్పారు. బ్యాంకు రిజిష్టర్, నగదు పుస్తకం, రోజూ వారీ వ్యయ పుస్తకాలను పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేసారు. పార్లమెంటుకు రూ.95లక్షలు, అసెంబ్లీకి పోటీ చేస్తున్న అభ్యర్థులు రూ.40 లక్షల మించి ఖర్చు చేయకూడదన్నారు. ప్రతీ ఖర్చులను కొత్తగా ప్రారంభించిన బ్యాంకు ఖాతాల నుండి చెక్కు రూపంలో చెల్లించాలని పేర్కొన్నారు. నగదు రూపేణా రూ.20 వేలకు మించి చెల్లించ కూడదన్నారు. అభ్యర్థుల రిజిష్టర్లను ఈనెల 30 వతేదీ, మే 6, 11 తేదీలలో పరిశీలిస్తామని చెప్పారు. పోలింగ్ పూర్తయిన 24 వ రోజు పుస్తకాలను ఆడిట్ చేస్తామని చెప్పారు.పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట్ మాట్లాడుతూ వి వి పాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈవి ఎంలు రెండవ ర్యాండమైజేషన్, కమిషనింగ్ చేస్తామన్నారు. ఓటు వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. గ్రీవెన్స్ సెల్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి సెల్ ఏర్పాటు చేసామన్నారు. 695 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసామని అన్నారు. పోలింగ్ రోజు ఉదయం ఐదు గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించి ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించాలని చెప్పారు.అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ మాట్లాడుతూ బ్యాలెట్ యూనిట్లో అక్షర మాల ప్రకారం బ్యాలెట్ యూనిట్లో అభ్యర్థుల పేర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. పారం 7 ఎ లను ఎన్నికల కమిషన్కు పంపించడం జరిగిందని అన్నారు. అరకు వ్యాలీ నియోజక వర్గంలో 134, పాడేరు నియోజక వర్గంలో 86 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని సర్వీసు ఓటర్ల వినియోగానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి తగిన విధంగా భద్రతా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఓటర్ల స్లిప్పులు పంపిణీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనకూడదన్నారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్ల స్లిప్పులను పంపిణీ చేస్తారని అన్నారు.ఈ సమావేశంలో అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గం, పాడేరు నియోజక వర్గాలకు చెందిన వివిద రాజకీయ పార్టీల ప్రతి నిధులు పాల్గొన్నారు.

# 16 వ వార్డులో వైసీపీ అభ్యర్థి ఉమా శంకర్ గణేష్ కు అడుగడుగునా సన్మానాలు

నర్సీపట్నం అర్బన్, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్: నర్సీపట్నం మున్సిపాలిటీ 16వ వార్డు శారాదానగర్ లో వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి చిన్ని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ కు భారీ స్వాగతం లభించింది సన్మానాలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ కు మహిళలు అడుగడుగునా హారతులు పట్టారు. ముందుగా కనకదుర్గమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారం ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు ఎమ్మెల్యే వెంట నడిచారు. మంగళవారం 16 వార్డులో వైసిపి అభ్యర్థి గణేష్ ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలు ఎమ్మెల్యే గణేష్ పై పూల వర్షం కురిపించారు. వార్డు లో చేసిన అభివృద్ధితో, ప్రజల అభిమానం పొందిన వీరమాచినేని జగదీశ్వరి (చిన్ని) ఆధ్వర్యంలో, గణేష్ కు వార్డు ప్రజలు నీరాజనాలు పలికారు. గత పాలకుల హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన శారదా నగర్ లో ఎమ్మెల్యే గణేష్ ఆశీస్సులతో, కౌన్సిలర్ జగదీశ్వరి ఆదర్శవంతంగా అభివృద్ధి చేశారు. ఇదే విషయాన్ని వార్డ్ ప్రజలు ఎమ్మెల్యే గణేష్ కు ప్రచార సమయంలో ఆదరణ చూపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ మరొక్కసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు నర్సీపట్నంలో అత్యధిక మెజార్టీ వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 30 వేలు మెజార్టీ వస్తుందని సిట్టింగ్ ఎమ్మెల్యే గణేష్ ధీమా వ్యక్తం చేశారు. కౌన్సిలర్ జగదీశ్వరి పనితీరు పై ప్రజలు ఎమ్మెల్యే గణేష్ ఎదుట సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీధి రోడ్లు లేక ఎన్నో అవస్థలు పడేవారిమని గుర్తు చేసుకున్నారు. 16 వ వార్డ్ శారద నగర్ లో గత ప్రభుత్వాలు ఎప్పుడు శారథనగర్ ను పట్టించుకోలేదని మురుకు కూపంగా మారిపోయిన శారదానగర్ లో కోట్ల రూపాయల తో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ సౌకర్యం. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడంలో జగదీశ్వరి చేసిన అభివృద్ధికి ప్రజలు ఎమ్మెల్యే గణేష్ కు బ్రహ్మరథం పట్టారు.. జగదీశ్వరి శారదా నగర్ లో ప్రజలకుఎంతోమేలు చేశారని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసి పాత్రుడు , తమరాన అప్పలనాయుడు . కర్రీ రామ్ గోపాల్ . తమరాన శ్రీను. లగుడు స్వామి మీసాల సత్తిబాబు. వికాస్ సతీష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యన్నపాత్రుడుకు మద్దతుగా ఎన్ఆర్ఐ లు మద్దతు.



నర్సీపట్నం అర్బన్, ఏప్రిల్ 30,మేజర్‌న్యూస్: వస్తున్నా మీకోసం పాదయాత్ర పోస్టర్ ను ఎన్నారై బృందంతో కలిసి ఆవిష్కరించిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ అయ్యన్న పాత్రుడు గెలుపు కోసం కృషి చేస్తున్న ఎన్నారై లకు ధన్యవాదాలు తెలిపారు. పీనారిపలెం నుండి వస్తున్న మీకోసం పాదయాత్ర ప్రారంభం అవుతుందని విజయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నారైలు కిషోర్ బాబు కృష్ణ ప్రసాద్ రాజేష్ బాబు బహదూర్ డాక్టర్ నరేష్ కిషోర్ బాబు తదితర ఎన్నారైలు ప్రపంచ దేశాల నలుమూలల నుంచి వచ్చిన ఎన్ఆర్ఐలు తెలుగుదేశం పార్టీ గెలుపుకు అయ్యన్న కు మద్దతు తెలియజేయడానికి తరలివచ్చారు వీరు గ్రామాల్లో తిరుగుతూ ప్రచారాలు నిర్వహించారు. రాష్ట్రంలో అరాచక పాలన సైకో పాలనతో రాష్ట్రం అధోగతి పాలు అయిందని దోపిడీ చేసి రాష్ట్రాన్ని దోచేసారని ల్యాండ్ మాఫియా ఇసక మాపియా లి క్కర్ మాఫియా. ద్వారా దోపిడీ చేశారని ప్రజలకు రక్షణ లేకపోవడం వంటి ఎన్నో అరాచకాలు సృష్టించి రాష్ట్రం వెనుకబడి పోవడానికి కారకులయ్యారు అని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం వస్తే మన భూములు మనకు తక్కువ అని అన్నారు. యువతకు ఉపాధి దొరకకపోవడం వలన రాష్ట్రం నుంచి విద్యార్థులు ప్రతిభ ఉన్నవారు వలసలు పోతున్నారని వారు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే సంపద సృష్టించి సంవత్సరానికి 402 లక్షల కోట్ల రూపాయలు సంపద సృష్టించే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం పెద్దాయన చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేసి చూపిస్తాడని వారు అన్నారు. యువత కోసం విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రతి నియోజకవర్గంలోకి ఒక ఎన్నారై ఆఫీసును ఏర్పాటు చేస్తున్నామని 24 గంటలు హెల్ప్ లైన్ కూడా పెట్టామని వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే వారికి సరైన అవగాహన కల్పించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వెబ్సైట్లో పేరు నమోదు చేసుకుంటే పరిశీలించి వారికి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ఆలోచించుకొని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం ప్రభుత్వం మరల అధికారంలోకి రావాలని అందుకు. మేమందరము బృందంగా ఏర్పడి ఏ ఏర్పడి తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో రావడానికి కృషి చేస్తున్నామని అన్నారు నర్సీపట్నంలో ఎమ్మెల్యేగా అయ్యన్నపాత్రుడును. ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు

# వైసీపీలో చేరిన 25 కుటుంబాలు



దేవరాపల్లి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ : దేవరాపల్లి గ్రామానికి చెందిన 25 కుటుంబాలు టిడిపి ని వీడి కూటమికి మరో షాక్ ఇచ్చారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు నాయకత్వం పట్ల విశ్వాసంతో నిరంతరం స్థానికంగా ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేసే ఆయన సారథ్యంలో దేవరాపల్లి మండల వ్యాప్తంగా ఎనలేని అభివృద్ధి జరిగిందని, సంక్షేమాభివృద్ధి చేసిన ఆంధ్రప్రదేశ్ నిర్మాత సిఎం జగన్ నాయకత్వంలో మాడుగులలో సమిష్టిగా మరింత అభివృద్ధి చేసుకుంటామని నూతనంగా చేరిన వారు అన్నారు . ఈ సందర్భంగా గుల్లిపల్లి వెంకట సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో చిటికిరెడ్డి రమణమ్మ, చిటికిరెడ్డి అప్పారావు , చిటికిరెడ్డి ఈశ్వరరావు, శ్రీను, నాయుడు, కోరుపోలు నరసింహమూర్తి, ఈరిబిల్లి అప్పలనాయుడు,తదితరులు తారువ గ్రామంలో అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువా వేసి సదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి పార్టీ పరంగా అన్నీ వేళలా అండగా ఉంటానని ముత్యాలనాయుడు హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికలలో సమిష్టిగా కృషి చేయాలని కోరారు .

# గాంధీనగరం టీడీపీ నుంచి 25 కుటుంబాలు వైసీపీలో చేరిక



నర్సీపట్నం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధికి ఆకర్షితులై ప్రజలు వైసిపి పార్టీలో చేరుతున్నారని నర్సీపట్నం సిట్టింగ్ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఇతర పార్టీల నుండి వలసలు కొనసాగుతున్నాయి. మంగళవారం నాతవరం మండలం గాంధీనగరం నుండి 25 కుటుంబాలు వైసీపీలోకి చేరాయి. పెద్దబొడ్డేపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మాట ఇస్తే మడమ తిప్పని మనిషని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని భావించి పార్టీలో చేరామన్నారు. కులం, మతం, రాజకీయాలు చూడకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. మళ్ళీ ఆయనను ముఖ్యమంత్రిని చేయడం, నర్సీపట్నంలో ఉమాశంకర్ గణేష్ ను రెండోసారి గెలిపించుకోవడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# జనసేన నుంచి వైసీపీలోకి భారీ చేరికలు



గాజువాక, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్: ,జీవీఎంసీ 72వ వార్డు చిన్న గంట్యాడకు చెందిన కంఠం రెడ్డి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ సమక్షంలో మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ, మరో పది రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయని, ఈ పది రోజులు మనకు కీలకమని, పార్టీలో చేరిన వారు కష్టపడి వైసిపి విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి వస్తే, యువతకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, కార్పొరేటర్ రాజనా రామారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పల్లా చిన్న తల్లి, కొసిరెడ్డి గణేష్, శిరసపల్లి శ్రీనివాస్, కరణం శివాజీ, పచ్చికోరి రాము, పల్ల దుర్గాప్రసాద్, ఎస్ .మహేష్, సిరసపల్లి వరహాలు, సీరం పాండురంగ, సీరం నాని, కరణం కనకరాజు, కరణం గోవిందు, కరణం అప్పలరాజు, వానపల్లి సత్తి, వానపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా ప్రమాణాలను పెంచిన స్కోడా

విశాఖపట్నం, ఏప్రిల్30, మేజర్‌న్యూస్ : స్కోడా కుషాక్ ఎస్ యువీ, స్లావియా సెడాన్ భద్రతా ప్రమాణాల పరంగా అత్యున్నత స్థాయిలో ఉన్నాయని ఇప్పుడు ఆ భద్రతా ప్రమాణాలను మరింత పెంచేందుకు స్కోడా ఆటో ఇండియా నడుంబిగించిందని మీడియా ప్రతినిధి తెలిపారు అందులో భాగంగా కుషాక్ స్లావియాలోని అన్ని వేరియంట్ లలో ఆరు ఎయిర్బ్యాగ్ లను ప్రవేశ పెట్టిందని కంపెనీ యొక్క మై 24 అప్ డేట్ ద్వారా ల్యాండ్ మార్క్ విజన్ అయినటువంటిమేడిన్ ఇన్ ప్రమాణాలనుఅనుగుణంగాఇవి తీర్చదిద్దబడ్డాయన్నారు . ఈ సందర్భంగా అప్ గ్రేడ్ లగురించి మాట్లాడుతూ, స్కోడా ఆటో ఇండియాబ్ రాండ్ డైరెక్టర్ పీటర్ జానెబా . మాట్లాడుతూ భద్రత అనేది స్కోడా డీఎన్ఏలో ఎల్లప్పుడూ అంతర్గతంగా ఉంటుందని గ్లోబల్ ఎన్.సి.ఏపీ పరీక్షల్లో పెద్దలు పిల్లలకు పూర్తి భద్రత కల్పించేలా 5-స్టార్ రేటింగ్ స్కోర్ చేసిన మొదటి బ్రాండ్ స్కోడా భద్రతపై ప్రధాన్యత హ్యూమన్ టచ్ విధానాన్ని కలిగి ఉంటుందని అన్నింటికి మించికుటుంబబ్రాండ్ గా ఉండటంపై మా దృష్టిని ఇదినొక్కి చెబుతుందన్నారు 2023 క్యూ 4లో కంపెనీ అప్పటికే పరిచయజేసిన అప్డేట్ లకుకుషాక్ మరియుస్లావియా యొక్క మై 24 శ్రేణికి మెరుగుదలలజోడించబడ్డాయన్నారు అంతేకాకుండాలగ్జరీ సెడాన్ కోసం నిరంతడిమాండ్ నుతీర్చడానికి పరిమితసంఖ్యలో సూపర్బ్ నుతిరిగి ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతుందన్నారు

# జాయింట్ వెంచర్ ను ఏర్పాటు చేయనున్న నెస్లే, డాక్టర్ రెడ్డీస్

విశాఖపట్నం,ఏప్రిల్ 30, మేజర్ న్యూస్, : వినియోగదారులకు వినూత్న న్యూట్రాస్యూటికల్ బ్రాండ్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు నెస్లే ఇండియా లిమిటెడ్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థలు ఒక జాయింట్ వెంచరు (జేవీ కంపెనీ) ఏర్పాటు చేయడానికి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించాయని మీడియా ప్రతినిధి తెలిపారు.ఈ రెండింటి సంయుక్త భాగస్వామ్యాన్ని జేవీ పార్టనర్స్ పిలుస్తారని ఈ భాగస్వామ్యం భారత్ లో డాక్టర్ రెడ్డీస్ బలమైన, స్థిరపడిన వాణిజ్య బలాలతో నెస్లే హెల్త్ సైన్స్ (ఎన్హెచ్ ఎస్సీ) విటమిన్, మినరల్స్, హెర్బల్స్, సప్లిమెంట్స్తో పాటు ప్రపంచ ప్రసిద్ధ శ్రేణి పోషకాహార ఆరోగ్య పరిష్కారాలను తీసుకువస్తుందన్నారు. భారత్లోని వినియోగదారుల కోసం మెటబాలిక్ హాస్పిటల్ న్యూట్రిషన్, జనరల్ వెల్నెస్, మహిళల ఆరోగ్యం, పిల్లల పోషకాహారం వంటి విభాగాలలో జేవీ భాగస్వాములు తమ బలాలను మిళితం చేయడంలో, వారి కాంప్లిమెంటరీ న్యూట్రాస్యూటికల్స్ పోర్ట్ఫోలియోలను పెంచుకోవడంలో ఈ జాయింట్ వెంచర్ సహాయం చేస్తుందన్నారు డాక్టర్ రెడ్డీస్ బ్రాండెడ్ మార్కెట్స్ (ఇండియా, ఎమర్జింగ్ మార్కెట్స్) సీఈఓ ఎం.వి.రమణ మాట్లాడుతూ ఈ జాయింట్ వెంచర్ మంచి ఆరోగ్యాన్ని అందించాలన్న ఉద్దేశం కలిగి ఉన్న రెండు కంపెనీల వినూత్న విధానమని నెస్లే హెల్త్ సైన్స్ గ్లోబల్ పోర్ట్ఫోలియో నుంచి ఆవిష్కరణలను భారత్లోని వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడానికి నెస్లే ఇండియాతో భాగస్వామ్యం కావడానికి సంతోషిస్తున్నామని రెండు మాతృ సంస్థల పరస్పర బలాన్ని పెంచే ఈ వినూత్న విధానం వినియోగదారులకు నాణ్యమైన, సరసమైన ధరల్లో ఉత్పత్తులను అందుబాటులోకి తెస్తుందన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించింది అయ్యన్నపాత్రుడే



నర్సీపట్నం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ : నర్సీపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించింది అయ్యన్నపాత్రుడేనని యాదవ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఒమ్మి నరసింగరావు యాదవ్ అన్నారు. మంగళవారం నర్సీపట్నం యాదవ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గుండుపాల, పోలవరం, పాకలపాడు, రావణాపల్లి, కృష్ణాపురం గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి అయ్యన్న పాత్రుడు, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ లకు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా యాదవ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి నరసింగరావు యాదవ్ ( వంశీ మాస్టర్ ) మాట్లాడుతూ, మంత్రిగా అయ్యన్న పాత్రుడు నర్సీపట్నం ను అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కానరాలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా రూపొందించబడ్డాయన్నారుఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పిల్లా వెంకటేశ్వరరావు యాదవ్, ఒమ్మి నూకరాజు యాదవ్, పక్కుర్తి వెంకటరమణ యాదవ్ గుమ్మడు చిన్నబ్బాయి, చందక చినరమణ, వియ్యపు అర్జున, దేవర లోవరాజు, మురుకుర్తి రమణ, దేవర నూకరాజు, బర్ల అప్పలనాయుడు, బర్ల రమణ, పల్లా చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.


## తహసీల్దార్ వారి కార్యాలయం గాజువాక

యుఎల్‌సి - 20105 - 2018

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ కె.లాల్ బహుదూర్ చౌదరి, తండ్రి: జగన్‌మోహనరావు తెలిపిన భూమికి (ఎన్‌ఓసి) నిరంభ్యతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము | సర్వే నెం. | ప్లాట్ నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 71-2D2B | 132 | 263 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసిందిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## సమస్యాత్మక గ్రామాలు.. పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసిన తాసిల్దారు



**తెర్లాం, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన ఉద్దవొ లు సుందరాడ పెరుమాలి తదితరు గ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను తాసిల్దార్ బి రాజ్యలక్ష్మి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మంగళవారం ఆయా కేంద్రాలకు వెళ్లి కనీస సౌకర్యాలు ఏర్పాటుపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజుకు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని తాగునీరు ప్రథమ చికిత్స క అవసరమైన ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి సేవలు అందించాలని బి ఎల్ ఓ లను ఆదేశించా రు. మే 13వ తేదీన జరుగు సార్వత్రిక ఎన్నికలకు అధికారులు సిద్ధం కావాలని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవా లని ఆదేశించారు. కార్యక్రమంలో మండల వీఆర్వో సంఘ అధ్యక్షులు సువ్వాడ న రసింహనాయుడు బిఎల్ఓ లు సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామికి సింధూర వర్ణ పూజ



**తెర్లాం, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పాముల వలస గ్రామంలో మంగళ వారం అభయాంజనేయ స్వామి వారి కి సింధూర వర్ణ పూజ లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బ్రహ్మర్షి వేద పండితులు కడా రు కైలాస రావు ప్రవచనాలతో అష్టోత్తర శత నామావళి కుం కుమార్చన తమల పాకులతో భక్తులచేత పూజలు నిర్వహించారు. అలాగే అబి.షేక పూజలుతో సాటు సాధారణ పూజలు కూడా నిర్వహించుకున్నారు. కార్య క్రమంలో వారితో పాటు పలు గ్రామాల భక్తులు తరలివచ్చి పూజలు జరుపుకున్నారు.

## స్కిల్ హబ్‌లో నిరుద్యోగ యువతకు శిక్షణ



**ఎస్.కోట, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్కిల్ హబ్‌లో నిరుద్యోగ యువతకు శిక్షణలో భాగంగా కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారని స్కిల్ హబ్ కోఆర్డినేటర్ డాక్టర్ .జి .ఈరన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ .వి. సుధీర్ కమ్యూనికేషన్స్ ఏ విధంగా మెరుగుపరు చుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు కొన్ని చిట్కాలు చెప్పారు. అందులో మొదటిది వినడం నేర్చుకోవాలి, మాట్లాడుతున్నప్పుడైనా, రాసినప్పుడైనా మీరిచ్చే సందేశం సులభంగా అర్థమయ్యే లా ఉండాలి. అదేవిధంగా సరళమైన భాషను వాడాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.సి. హెచ్. కేశవరావు మాట్లాడుతూ కమ్యూనికేషన్ అంటే మాటలే కాదు, శారీరక కదలికలు కూడా చాలా ముఖ్యమని అవి మాటలను మరింత ఎఫెక్టివ్‌గా మారుస్తాయని తెలిపారు. స్కిల్ హబ్ కోఆర్డినేటర్ డాక్టర్. జి .ఈరన్న మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగ యువత కూడా ఉద్యోగ అవకాశం పొందా లంటే టెక్నికల్ స్కిల్స్ తో పాటు, కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా ఉండాలని తెలిపా రు. ఏం చదువుకున్నా ,ఏ ఉద్యోగం చేస్తున్నాం, ఏ రంగంలో ఉన్నాం అనే దాంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి తప్పకుండా ఉండవలసిన నైపుణ్యం కమ్యూనికేషన్. మీ అభిప్రాయాలను, ఆలోచనలను, భావాలను పంచుకోవడానికి కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె .వాసుదేవరావు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ కె.భాస్కరరావు, అధ్యాపకులు షేక్ వలి ఖాన్, ఆర్. శ్రీలక్ష్మీ, కె.అప్పలరాజు, పి భాస్కరరావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంభంగికి మహిళలు పుష్పాలతో స్వాగతం

**- బొబ్బిలి పట్టణంలో ముమ్మరంగా వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచారం**

**- ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించిన ఎమ్మెల్యే శంబంగి**

**బొబ్బిలి, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి శంభంగి వెంకట చిన అప్పలనాయుడు కు మహిళలు పుష్పాలతో స్వాగతం పలికారు. ఈ మేరకు మంగళవారం ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బొబ్బిలి నియోజకవర్గం బొబ్బిలి మున్సిపాలిటీ 31వ వార్డులో బొబ్బిలి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధిని గుర్తు చేస్తూ ముందడుగు వేశారు.కూటమి పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రతిపక్షాలన్నీ ఏకమై గుంపుగా వస్తున్నారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన ఓటర్లకు సూచించారు.అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కట్టుబడి పని చేస్తున్న



ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి ని పర్సొన్నారు. బొబ్బిలి నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, విజయనగరం జిల్లా లోక్ సభ అభ్యర్థిగా బెల్లాన చంద్రశేఖర్ కి తమ అమూల్యమైన ఓటు హక్కును ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, వైస్ చైర్మన్ గొలగాని రమాదేవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# బోరు బావులుకు ప్లాట్ ఫాం నిర్మాణం చేపట్టాలి

**: మున్సిపల్ కమిషనర్**



**బొబ్బిలి, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** పట్టణం లో ఉన్న మంచినీటి బోరు బావులు కు ప్లాట్ ఫాం నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు మంగళవారం కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, వార్డ్ ఎమినిటీ సెక్రటరీ, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రెటరీ వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో కోరాడ వీధి సచివాలయ పరిధిలోగల జండా వీధి, అంట్యాకుల వీధి ఏరియాలలో పర్యటించారు. అనంతరం అంట్యాకుల వీధిలో ఇంటింటి చెత్త సేకరణ పరిశీలించి తడి, పొడి చెత్తలను శాగ్రిగేషన్ చేయుటను పారిశుద్ధ్య కార్మికులను అడిగి తెలుసుకున్నారు. డ్రైన్లను డీసిల్టేషన్ చేయాలని మరియు ఖాళీ స్థలములలో చెత్తలను ఏరివేయించాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణ సామాగ్రి మరియు డేబ్రిష్ రోడ్ల పైన వేస్తున్నట్టుగా గుర్తించి వాటిని ఆయా ఇళ్ల యజమానుల ద్వారా తొలగించాల్సిందిగా వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్స్ సెక్రటరీ వారికి ఆదేశించారు. పైపులైన్ల లీకులు లేకుండా చూడాలని మరియు బోర్ వెల్స్ కు ప్లాట్ ఫారములు నిర్మించాలని సంబందిత మున్సిపల్ అసిస్టెంట్ వారికి ఆదేశించారు.

# టీడీపీ నుంచి వైసీపీ26 కుటుంబాలు చేరికలు

**వైస్సార్సీపీ గెలుపుకై కృషి చేయాలి - ఎమ్మెల్యే శంబంగి**

**బొబ్బిలి, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పథకాలు కు మెచ్చి వైఎస్సార్ సీపీ లో చేరుతున్నామని పలువురు తెలిపారు. ఈ మేరకు మంగళవారం బాడంగి మండలం వాడాడ గ్రామానికి చెందిన 26కుటుంబాలు వాడాడ సర్పంచ్ పూడి సూర్యనారాయణ,పూడి కృష్ణ మార్పిన సత్యన్నాయుడు, గొట్టాపు రామారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయనికి విచ్చేసి గౌరవ బొబ్బిలి శాసన సభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి వైస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్నారు.వారికి ఎమ్మెల్యే శంబంగి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వ్యక్తులు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై స్వచ్ఛందంగా పార్టీలో చేరామని, పార్టీ విజయానికి కష్టపడి పని చేస్తామని చెప్పారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు,ఎమ్మెల్యే శంబంగి పనితీరును మెచ్చి స్వచ్ఛందంగా పార్టీలో చేరమన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే



శంబంగి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గెలుపుకై కృషి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో లోచర్ల తాతబాబు,లోచర్ల తిరుపతి, లోచర్ల శంకర్రావు, లోచర్ల కృష్ణ, జామి లచ్చయ్య, జామి దాలయ్య, జామీ ఎర్రయ్య,కోట సన్యాసిరావు,జామీ సింహాచలం,లోచర్ల సత్యం తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, కౌన్సిలర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# హెలిప్యాడ్ ప్రదేశాన్ని పరిశీలించిన రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి



**బొబ్బిలి, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** సీఎం జగన్ బొబ్బిలి నియోజకవర్గ కేంద్రంలో ఎన్నికల ప్రచార కార్యక్రమములో పాల్గొననున్న నేపథ్యంలో మంగళ వారం రాజా కాలేజ్ గ్రౌండ్ వద్ద హెలిపాడ్ వద్ద ఏర్పాట్లు ను పరిశీలించారు. ఈ మేరకు వాటర్ ట్యాంక్ రోడ్ లో సభ స్థలం పరిశీలించిన గౌరవ రాజ్యసభ సభ్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ డా.వైవి సుబ్బారెడ్డి గారు, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ డిప్యూటీ కోఆర్డినేటర్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), స్థానిక శాసనసభ్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బొబ్బిలి శాసనసభ అభ్యర్థి శ్రీ శంబంగి వెంకట చినప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు శంభంగి వేణుగోపాల్ నాయుడు, కుమారుడు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య విజయనగరం

## జైల్లో ఉన్న ఖైదీలలో మించి పరివర్తన కలిగించాలి

**సీనియర్ సివిల్ జడ్జి అరుణ**



**బొబ్బిలి, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** జైల్లో ఉన్న ఖైదీలలో మంచి పరివర్తన కలిగించాలని బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి ఎస్. అరుణ తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థానిక సబ్ జైలులో ఉన్న ఖైదీల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మేడం మాట్లాడుతూ చిన్న చిన్న పొరపాటు లతో జైలు కు వచ్చిన వారు ఉన్నారు అని తెలిపారు.

## నెల్లిమర్ల నియోజకవర్గంలో

# మహిళా ఓటర్లే కీలకం

**పూసపాటిరేగ, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** తాజాగా జరగనున్న నెల్లిమర్ల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్లు కీలకంగా మారారు. పురుష ఓటర్ల కన్నా మహిళా ఓటర్లే ఆదిక్యం కావడంతో మహిళా ఓటర్ల పైనే పోటీ చేసే అభ్యర్థులు ఆశలను పెంచుకుంటున్నారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,13,548 కాగా అందులో పురుష ఓటర్లు 1,05,613 గా ఉండగా, మహిళా ఓటర్లు 1,07,935ఉన్నారు. వీరులో పురుష ఓటర్లు కంటే మహిళా ఓటర్లే2,322 ఆదిక్యంలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం మహిళల కే ప్రభుత్వ పథకాలు నేరుగా అందించడం వల్ల మహిళా ఓటర్లు తమకు అనుకూలంగా ఉంటారని ప్రస్తుత ఎమ్మెల్యే, వైకాపా నియోజకవర్గ అభ్యర్థి అయిన బడ్డుకొండ అప్పలనాయుడు కొండంత ఆశగా ఉండగా, నెల్లిమర్ల నియోజకవర్గం లో ప్రధాన పార్టీల తరపున మొదటిసారిగా మహిళా అభ్యర్థిగా పోటీ చేస్తున్న జనసేన, తెదేపా, భాజాపా కూటమి తరుపున జనసేన అభ్యర్థినిగా లోకం మాధవి పోటీ చేస్తున్నందున మహిళా అభ్యర్థినిగా తనను పిలిపించాలని ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వైకాపా అభ్యర్థి తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ ప్రభుత్వ పథకాల విషయంలో జిల్లాలోనే అధికంగా నెల్లిమర్ల నియోజకవర్గం కు ఆదిక్యంలో ఉండడంతో ప్రతి పథకం ను నియోజకవర్గం, మండల కేంద్రాల్లో ప్రత్యేక సభల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించడం ద్వారా మహిళలు తమవంటే ఉన్నారని భావిస్తున్నారు. అయితే తాను గత రెండుసార్లుగా ఎమ్మెల్యేగా, ఒకసారి జడ్పీ చైర్మన్గా చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బడ్డుకొండ గుర్తు చేస్తున్నారు. తాను స్థానికుడినని, జనసేన కూటమి అభ్యర్థిని లోకం మాధవి మాత్రం స్థానికులు కాదంటూ బడ్డు కొండ ప్రచారం చేస్తుండగా, లోకం మాధి మాత్రం స్థానికరాలని కాదంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న గ్లోబల్ ప్రచారాన్ని తిప్పుకొడుతున్నారు.. నెల్లిమర్ల నియోజకవర్గం లో తన పూర్వీకుల చరిత్రను కూడా తెరపైకి తెస్తూనే తాను స్థానికరాలననే ముద్ర వేసుకునే లోకం మాధవి ప్రయత్నం చేస్తున్నారు.. అయితే ఈ ఎన్నికల్లో 12 మంది బరిలో నిలవగా వారిలో నలుగురు మహిళా అభ్యర్థిని లు కావడం అందున పోటీలో లోకం మాధవితో పాటు నవరంగ కాంగ్రెస్ పార్టీ తరపున లెంక మాధవి కూడా పోటీ చేస్తుండడంతో అది కూడా పక్కపక్క సీరియల్ నెంబర్లు కావడంతో ఓటర్లు ఓటు వేసే సమయంలో కూడా ఆచితూచి వ్యవహరించాల్సి ఉంటుంది. వైకాపా తరపున పోటీ చేస్తున్న బడ్డు కొండకు వరస క్రమంలో బ్యాలెట్ పేపర్ లో 1రాగా, కోటమ అభ్యర్థినిగా 10వ నెంబర్ కావడం,, ముందు పేరు లెంక మాధవి అనే పేరు కూడా దగ్గర పోలిక ఉండే పేర్లు కావడంతో బ్యాలెట్ పత్రాల్లో ఉన్న పేర్లు కూడా దగ్గర దగ్గర పోలికలు ఉండడంతో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల్లో ఎవరికి లభిస్తుందో వేచి చూడాలి మరి.

# సూర్య పార్వతీపురం

## లెక్కలు పక్కాగా ఉండాలి




పార్వతీపురం, ఏప్రిల్ 30 : ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు తమ లెక్కలు పక్కాగా నిర్వహించాలని పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు గుర్ కరణ్ సింగ్ అన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు , పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళ వారం వ్యయ అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలు, వ్యయ రిజిస్టర్లు అందించడం జరిగిందని, వాటిలో రోజువారీ జరిగే ప్రతి ఖర్చును పొందుపార్చాలన్నారు. వ్యయ రిజిస్టర్లకు అనుబంధంగా ఎన్నికల వ్యయ విభాగం ప్రతి అభ్యర్థి ఖర్చులను పరిశీలించి షాడో రిజిస్టర్లో నమోదు చేస్తుందని చెప్పారు. ఈ రెండు రిజిస్టర్లలో అంశాలు సరిపోలాలని ఆయన పేర్కొన్నారు. వ్యయ రిజిస్టలను ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు విధిగా నిర్దేశిత నమూనాలో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. వ్యయ రిజిస్టర్ నిర్వహించక పోవడం, లెక్కలు చూపక పోవడం వలన సెక్షన్ 10 ఎ క్రింద అనర్హులు అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. వ్యయ రిజిస్టర్ నిర్వహణకు అవగాహన కలిగిన వ్యక్తిని ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి అంశాన్ని తీవ్రంగా పరిగణించి పొందుపరచాలని, ఎన్నికల వీడియో వ్యూయింగ్ బృందాలు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తుందని అన్నారు. ఎన్నికల కోసం మాత్రమే ప్రారంభించిన ప్రత్యేక బ్యాంక్ ఖాతా నుండి వ్యయం చేయాలని, పది వేలు రూపాయలు కంటే ఎక్కువ ఖర్చుకు విధిగా చెక్కు రూపంలో చెల్లించాలని ఆయన చెప్పారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ కూడా ఖర్చులో జమ అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, ఇన్ ఛార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి జి కేశవ నాయుడు, సమన్వయ అధికారి కె రాబర్ట్ పాల్, వ్యయ విభాగం నోడల్ అధికారి పి శ్రీరామ మూర్తి, ఆర్ రమణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధి జగన్ కె సాధ్యమైంది

**- సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలి**

**- వైయస్సార్ సిపి అభ్యర్థి అలజంగి పిలుపు**

**పార్వతీపురం, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** గిరిజన ప్రాంతాల అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో పరుగులు పెట్టాయని రానున్న కాలంలో అవి కొనసాగాలంటే మరో మారు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగన్ ప్రభుత్వానికి మద్దతు తెలపాలని పార్వతీపురం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపునిచ్చారు. మంగళవారం ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 19 వ వార్డు వైకెయం నగర్, మండలంలోని టొంకి, బొడ్డవలస, బుదురవాడ, టీకలోవా, గోచక్క, లిడికి వలస తదితర గిరిజన గ్రామాలలో సుడిగాలి పర్యటనలు చేపడుతూ ప్రచార కార్యక్రమాన్ని పరుగులు పెట్టించారు. గిరిజన గూడెల్లో అలజంగి జోగారావు కు అఖండ స్వాగతం లభించింది. అడుగడుగునా గిరిజన ప్రజలు నీరాజనాలు పలుకుతూ తమ నాయకునికి ఆదర అభిమానాలతో పూలమాలతో సత్కరిస్తూ ప్రేమగా పలకరించారు. గత ఐదేళ్లలో ముఖ్యంగా కరోనా సమయంలో ఎవరు విడిచిపెట్టిన చూసినా చూడకపోయినా తమ హృదయ నేత అలజంగి జోగారావు నిత్యవసర వస్తువులు బియ్యము కిరాణా వంటి వాటిని పలుమార్లు ఉచితంగా సరఫరా చేసి ఆదుకున్నారని అలాగే పల్లెల్లో నిరాహారానికి గురైన కుటుంబాలను అక్కున చేర్చుకొని బతుకుతెరువు చూపించారని కొనియాడుతూ జేజేలు పలికిన



ప్రచార కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మరో మారు అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రిగా చేస్తే ప్రస్తుత పథకాలు కొనసాగడంతో పాటు అదనంగా మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకునే విధంగా ప్రభుత్వం ముందుకు వస్తుందని అభ్యర్థించారు. అలాగే వైకెయం నగర్ లోని గడపగడపకు జగన్ ప్రభుత్వం అన్న మాదిరి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, వెంటరాగా ప్రచార కార్యక్రమాన్ని హోరెత్తించారు. అసలే వైకెయం నగరు ఆపై జోగారావు పర్యటన ఇంకా చెప్పేదేముంది జనాలు తండోపతండాలుగా చేరుకొని ప్రచారాన్ని పరుగులెత్తించారు. వార్డు ప్రజల అభిమానానికి ఎమ్మెల్యే మంత్రముగ్దులయ్యారు. మీ రుణం తీర్చుకోలేనిదని మరోమారు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని అభ్యర్థిస్తూ ముందుకు పోయారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న పాలనలో జగనన్న మార్కు

**- నిత్యం ప్రజల పక్షం.. ఏమీ ఆశించని నైజం..**

**- అదే రాజన్న దొర నాయకత్వ రహస్యం..**



**పార్వతీపురం, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** రాజన్న దొర అంటే ఆ నియోజకవర్గంలో తమ ఇంటి సొంత మనిషిగా భావిస్తారు. గిరిజన కుటుంబాలు అయితే మరి చెప్పక్కర్లేదు తమ ఇంటి పెద్ద కొడుకే అంటుంటారు. అంతలా అందరిలో ఒక్కడు అయ్యాడు అంటే గత మూడు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా పీఠం ఎక్కినప్పటికీ మూలాలు మరిచిపోలేదు సంబర పడిపోలేదు. ఏనాడు స్వార్థం చూసుకోలేదు. అలా అని గ్రూపులు లేవు గూడు పుటానీలు లేవు. అంతా సరామాములే. ఎన్నికలప్పుడే పార్టీలు ప్రత్యర్థులు తర్వాత అంతా ఒకటేనన్న మనస్తత్వమే తనని అజాతశత్రువుగా నేటికీ గుర్తింపు ఇస్తుంది. కాంగ్రెస్ వాదిగా తరువాత కరుడుగట్టిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతగా ఏ పరిస్థితులు వచ్చిన వనకకుండా తొనకకుండా ఉండే లక్షణం ఆయనకే సొంతం. నియోజకవర్గంలో అచ్చు జగన్మోహన్ రెడ్డి ఆలోచనలు విధానాలు నూటికి నూరు పాలు అమలు చేస్తూ రాజన్న పాలనలో జగనన్న మార్కు నానుడికి సార్థకం చేసుకుంటూ వస్తున్నారు. మనిషి గంభీరం మనసు లాలిత్యం అన్న మాదిరి సూక్తికి నిలువుటద్దం ఆయన. గత రెండు దశాబ్దాలుగా సాలూరు నియోజకవర్గం నుండి ఓటమి ఎరగని నేతగా ప్రత్యర్థి ఎవరైనా గెలుపు తన పక్షంగా మలుచుకుంటూ ముందుకు పోతున్నారు. ఈసారి ఎన్నికల్లో కూడా విజయానికి ఒక అడుగు దూరంలో ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఎన్నికల నగర మోగిని నాట్ నుండి ప్రచార పర్వానికి తెర తీసి వెనుదిరగకుండా నియోజకవర్గ నలుమూలల కలియతిరికి ఇప్పటికే రెండు దబ్బాల పర్యటన ముగించుకొని నాయకులను కార్యకర్తలను హుషారు ఎక్కించారు. ప్రచారంలో ముందంజలో ఉంటూ రాష్ట్రంలో మరో మారు జగన్మోహన్ రెడ్డి పాలనకు సిద్ధం చేస్తూ నవరత్నాలను సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ప్రజల ఆదరణ పొందుతున్నారు ఈసారి కూడా గెలుపు నల్లేరుపై నడకే నన్న భావన క్యాడర్లో బలంగా ఉన్నప్పటికీ ధీమా పడకుండా మెజార్టీ గెలుపు కోసం మరింత శ్రమిస్తున్నారని అదే ఆయన విజయ రహస్యం అంటూ దగ్గరగా తనకు తెలిసిన నేతలు అంటున్నాడు కొసమెరుపు.

## పుష్ప శ్రీవాణి సమక్షంలో

# 50 కుటుంబాలు వైసీపీలో చేరిక

**సాదరంగా స్వాగతించి చేర్చుకున్న శత్రుచర్ల**



**పార్వతీపురం, ఏప్రిల్ 30, మజరిన్యూస్:** రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన దక్షతకు మెచ్చి కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు మెచ్చి పలు కుటుంబాలు మంగళవారం ఉదయం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. చినమేరంగి గ్రామంలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాముల పుష్ప శ్రీవాణి సమక్షంలో కొమరాడ మండలం లాభేసు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు అలాగే కురుపాం మండలం రెల్లిగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, వార్డు మెంబర్లతో కలిపి మరో 20 కుటుంబాలు వైసిపి కండువాను కప్పుకున్నాయి. వీరందరికీ పార్టీలోకి పుష్పశ్రీవాణీ దంపతులు సాదరంగా ఆహ్వానించి అభినందనలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పుష్ప శ్రీవాణి, తనుజారానులకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారం కార్యక్రమం



**కురుపాం, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** ఈరోజు కురుపాం నియోజకవర్గం కురుపాం మండలంలో గుమ్మిడిగూడ పంచాయతీ గ్రామాలలో మండల కన్వీనర్ కొండయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తోయక జగదీశ్వరి, ఎంపీ అభ్యర్థి శ్రీమతి కొత్తపల్లి గీతని గెలిపించాలని ఇంటి ఇంటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, ఎక్స ఎంపీపీ రమణమూర్తి, అరకు పార్లిమెంట్ యువత కార్యదర్శి రామక్రిష్ణ, నియోజకవర్గం మహిళా కార్యదర్శి వేంపటాపు భారతి, తెలుగుదేశం నాయకులు త్రిపుర, మాసయ్య, కర్రి శ్రీను, సందీప్, శరత్ ,మిన్న నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు జనసైనికులు జనసేన నాయకులు పాల్గున్నారు.

# సూర్య శ్రీకాకుళం

## తెలుగుదేశంలోకి చేరికల జోరు

**- తామరపల్లి నుండి 30 కుటుంబాలు**
**- ఆహ్వానించిన బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గంలో ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతం నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరికల జోరు కొనసాగుతుందని, ప్రజల అభిమానం చేరికలతో స్పష్టమవుతుందని మాజీ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి వ్యాఖ్యానించారు. నరసన్నపేట మండలం తామరపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైసిపిని వీడి టీడీపీ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా వేసి ఆహ్వానించిన ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోల రాజు, సుందర రావు, భాస్కరరావు, రాంబాబు, గోవిందరావు, రాజు, 30పైగా కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ పార్టీలోకి చేరారు. వీరిని సాదరంగా ఆహ్వానించిన రమణమూర్తి. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాటాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబంలో చేరిన మీరంతా పార్టీ అభివృద్ధికి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపుకు మెజారిటీకి దోహదం చేయాలని, అందరూ కలిసిమెలిసి రానున్న ఎన్నికలలో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అడపా చంద్రశేఖర్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన, గ్రామ నాయకులు, యూనిట్ ఇంచార్జ్ రెడ్డి సతీష్, కోల రాము మాజీ సర్పంచ్ గేంబలి ప్రభాకర్, బాబు, కోల సింహాచలం, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహితుని వర్ధంతి సందర్భంగా క్రీడాకారులకు పౌష్టికాహారం పంపిణీ



**నరసన్నపేట, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** ప్రముఖ సినీ దర్శకుడు వట్టి కుమార్ తృతీయ వర్ధంతి సందర్భంగా నరసన్నపేట కళాశాల మైదానంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కుమార్ స్నేహితులు, మైదాన క్రీడాకారులకు అల్పాహారము అరటి పండ్లు బిస్కెట్లు గుడ్లు పంపిణీ చేశారు. తమ స్నేహితుడు వట్టి కుమార్ మరణం తమకెంతో బాధ కలిగించిందని గత మూడు సంవత్సరా లుగా కుమార్ జ్ఞాపకాలతో జీవిస్తున్నామని, కుమార్ తృతీయ వర్ధంతి సందర్భం గా పిల్లలందరకు ఈ పౌష్టిక ఆహారాన్ని అందించడం ఎంతో ఆనందంగా ఉందని కుమార్ ప్రాణ స్నేహితులు తెలియజేశారు.

## మంత్రి ధర్మాన ఆధ్వర్యంలో వైసీపీలోకి



**శ్రీకాకుళం, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** మంత్రి ధర్మాన ప్రసాదరావు సమక్షంలో ఇవాళ పలు చేరికలు జరిగాయి గుజరాతి పేటకు చెందిన 80 కుటుంబాలు వైఎస్ఆర్సిపి గూటికి చేరాయి వీరందరినీ పార్టీలోకి ఆహ్వానించారుమంత్రి ధర్మాన పార్టీ కండువాలు కప్పి వీరికి దిశా నిర్దేశం చేశారు పార్టీ సిద్ధాంతాలు అనుగుణంగా పనిచేయాలని సూచించారు అనంతరం వీరంతా మంత్రి ధర్మానకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో వైఎస్ఆర్సిపి గెలుపునకు తామంతా కృషి చేస్తామని తెలిపారు.శ్రీకాకుళం అభివృద్ధికి ఇప్పటిదాకా ఎంతగానో కృషి చేసిన ఏకైక నేత ధర్మాన ప్రసాదరావు అని వీరంతా కొనియాడారుఎడ్ల వెంకట, మురపాల శ్రీను ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.

## రాష్ట్రం అభివృద్ధి దేశం పార్టీకే సాధ్యం



**పలాస/మందస, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** శ్రీకా కుళం జిల్లా పలాస నియోజక వర్గంలో టిడిపి జనసేన బిజెపి కూటమి తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. స్వర సుభద్ర , సవర రోహిత్, సవర సుందరి, సవర లక్ష్మీ, సవర దీపిక, సవర మంగళి, సవర నరేష్, సవర చూడా మణి తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో మండల .కె నరేష్, టి సతీష్, , టి పరమేష్, శేఖర్, అభి, దేవా, కేశవరావు, బుజ్జి, మహేష్, రమేష్, సంతోష్, వినయ్, ధర్మ, దిలీప్, నవిన్, లక్ష్మణ్, నరేంద్ర, సాయి, జయరామ్, చక్రధర్, క్రాంతి, వాసుదేవ్, అర్జున్, మం డల అధ్యక్షుడు భావన దుర్యోధన, లింగరాజు, నారాయణ రావు, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తల పై దాడులు చేయడం, కేసులు పెట్టారే తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. కొత్త గా చేరిన కార్యకర్తలు మాట్లాడుతూరాష్ట్ర ప్రజల కోసం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన పవన్ కళ్యాణ్ నిరంతరం శ్రమిస్తున్నారని, వారికి అండగా నిలిచి టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పలాస నియోజకవర్గంలో మంత్రి అప్పలరాజు ప్రకృతి వనరులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ససేవ్ పలాస సేఫ్ పలాస, ప్రతి చేతికి పని... ప్రతి చేనుకు నీరు, జీడి రైతులకు గిట్టుబాటు ధర, జీడి కార్మికులకు ఈ .యస్. ఐ. ఆసుపత్రి, జీడి వ్యాపారస్తులకు కాష్యు బోర్డు ఏర్పాటు, డిఫెన్స్ అకాడ మీ, సీమెన్స్ ప్రభుత్వ నైపుణ్య శిక్షణ కేంద్రం, జీడీ, కొబ్బరి ఆధారిత పరిశ్రమలు నెలకొల్పి మహిళలకు ఆదాయవనరులుగా ఏర్పాటు చేయడం నా సంకల్పం అని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, డాక్టర్ దానేటి శ్రీధర్, దువ్వాడ హేంబాబు చౌదరి, దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ వి దుర్గారావు, సంతోష్ పండా, అట్టాడ వాసు, కూన కృష్ణారా వు, జనసేన నాయకులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 60 రోజులుగా మజ్జిక పంపిణీ హర్షణీయం

**- శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ సేవలు అమూల్యం**
**- మజ్జిక చలివేంద్రంలో లైన్స్ క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు పొన్నాడ రవి కుమార్**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** అరవై రోజులుగా మజ్జిక పంపిణీ చెయ్యటం హర్షణీయమని, శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ సేవలు అమూల్యమని స్థానిక జెండాల వీధి పరిధిలో మజ్జిక చలివేంద్రంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు పొన్నాడ రవి కుమార్ అన్నారు. శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం అధ్యక్షులు బరాటం సంతోష్ ఆధ్వర్యంలో శిష్య బృందం నిరంతరం ఏదో ఒక సేవలో ఉండటం అందరికీ తెలిసిన విషయమే, మండు టెండలకు ప్రజలంతా అతలాకుతలం అవుతున్నారని, వేసవి తాపానికి మజ్జిక, నీళ్లు, ద్రవ రూపంలో ఎక్కువగా తీసుకుంటే వడదెబ్బకు దూరంగా ఉంటామని, వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు, పెద్దలు అందరూ కూడా వేసవి అయినంతవరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే బయట ఆహారానికి ప్రాధాన్యమివ్వకుండా, ఇంట్లో తయారు చేసే ఆహారాన్ని తినటమే ఉత్తమమైనదన్నారు. అందరినీ దృష్టిలో ఉంచుకొని అరవై రోజులు నిరంతరంగా ప్రతీ రోజు సుమారు రేడు వేల మందికి మజ్జిక పంపిణీ



చెయ్యటం కష్టతరమైన, ప్రజల శ్రేయస్సే ముఖ్యమనే తలంపుతో శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ బరాటం సంతోష్ శిష్య బృందం చేస్తున్న సేవలు అమూల్యమన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని దాతలుగాని, స్వచ్ఛంద సమస్థలుగాని ముఖ్య కూడలిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ఉపాధ్యక్షులు పాలకొండ ప్రశాంత్, శిష్య బృందం, లైన్స్ క్లబ్ సెంట్రల్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# కళింగవైశ్యులకు అండగా ఉంటా..



**- వారి విశ్వాస పాత్రునిగా సేవాలందిస్తా**
**- కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ హామీ**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** స్థానిక హోటల్లో మంగళవారం నిర్వహించిన కళింగవైశ్యుల ఆత్మీయ కలయిక కార్యక్రమానికి గొండు శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తన సేవలకు గుర్తింపుగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఎమ్మెల్యేగా పోటీచేసే అవకాశం కల్పించారని తెలిపారు. గతంలో రౌడీయిజాన్ని ప్రోత్సహించిన వైకాపా నాయకులు ఓటమి భయంతో తనపై బురద జల్లుతున్నారని, అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. తన గ్రామంలో 300 గడపల్లో ఎవ్వరిని అడిగినా తానేంటో చెప్తారని స్పష్టం చేసారు. వైకాపా నేతల అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు. కళింగ వైశ్యులకు టీడీపీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. గతంలో బీసీ జాబితాలో చేరుస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుని అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో బీసీలో చేర్చిన ఘనత టీడీపీ అధినేత చంద్రబాబుదేనన్నారు. ఓబీసీ చేర్చాలని ఎంతోకాలంగా పోరాటం చేస్తున్నారని.. అదికూడా సకారం అయ్యేలా రామ్మోహన్ నాయుడుతో కలసి కృషి చేస్తానని హామీనిచ్చారు. నగరంలో వ్యాపారాలు ప్రశాంతంగా చేసుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తానని, ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తక్షణమే స్పందించి తోడుగా ఉంటానని చెప్పారు. కళింగ వైశ్యుల విశ్వాసపాత్రునిగా సేవలు అందిస్తానని భరోసానిచ్చారు. సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నాయకులు వరం కుటుంబం ఇటీవల టీడీపీలో చేరడం ఆనందదాయకమని, వారి చేరికతో పార్టీ మరింత బలపడిందని పేర్కొన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము కానివ్వమని చెప్పారు. కూటమి అభ్యర్థులను బలపరచి రానున్న ఎన్నికలలో ఎంపీగా రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య సంఘ నాయకులు బోయిన గోవిందరాజులు, పైడిశెట్టి జయంతి, జామి భీమశంకర్, కోరాడ హరగోపాల్. కొరడా రమేష్, కోరాడ సర్వేశ్వరరావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఏపీ టైటిల్లింగ్ చట్టం అమలు కాకుండా అడ్డుకోండి

**- ప్రజలు వ్యతిరేకించాల్సిన సమయం వచ్చింది**
**- ఓటుతోనే వైసీపీ కి బుద్ది చెప్పండి**
**- మండల పరిషత్ నేత లోతుగెడ్డ ప్రజలకు పిలుపు**

**కొత్తూరు, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారం లోనికి వస్తే ఆంధ్రప్రదేశ్ టైటిల్లింగ్ చట్టం అమలు చేయడానికి సిద్ధంగా ఉందని, ఈ చట్టం ప్రజల మెడకు యమపాశం చుట్టుకోవడం తప్పదని, అందువల్ల ప్రతిఒక్కరు వ్యతిరేకించాల్సిన సమయం వచ్చిందని మండలం పరిషత్ దేశం నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు ,మండల ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకర రావు,జిల్లా వ్యవసాయ అభివృద్ధి మండలి మాజీ సభ్యుడు కోయిలాపు సంజీవరావు అన్నారు. తులసీ వర ప్రసాదరావు కార్యాలయం లో వారు మాట్లాడుతూ ఎపి టైట్లింగ్ యాక్ట్ (ఎపి భూహక్కుల చట్టం) ప్రకారం భూ అధికారిక సంస్థ టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి (డి ఆర్ ఓ ) నియామకం జరిగిన తర్వాత ప్రజల స్థిరాస్థులన్ని డి ఆర్ ఓ అధికారం లోనికి వెళ్లి పోతాయని వారు ఆరోపించారు.స్థిరాస్తికి సంబంధించి ఎవరికైనా పవర్ ఆఫ్ ఆటార్నీ ఇవ్వాలన్న, ఆడపిల్లలకు పొలం ఇచ్చి దాన పట్టా దస్తావేజు రాయాలన్న, అవసరాలకు విక్రయించాలన్న తప్పని సరిగా డి ఆర్ ఓ అనుమతి పొందాలని లేనట్లైతే ఎటువంటి భూ లావాదేవీలు జరగవని వారు అన్నారు. ఒకవేళ ఎవరైనా భూమి కొనుగోలు చేసినా వాటి వివరాలు డి ఆర్ ఓ దగ్గర నమోదు చేయాలని అన్నారు. అందువల్ల ఈ చట్టం అమలు కాకుండా ప్రజలు ఐక్యత తో వ్యతిరేకించాల్సిన సమయం ఆసన్న మైందని వారు స్పష్టం చేశారు. ఈ ఏపీ భూహక్కుల చట్టం అమల్లోనికి వస్తే స్థిరాస్తులు పై పూర్తి హక్కు ప్రజలు కోల్పోతారని అటువంటప్పుడు చేయాల్సింది ఏమీ ఉండదని వారన్నారు. ఈ చట్టం అమలు లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తినప్పుడు క్రింది న్యాయస్థానాలకు వెళ్లే అవకాశం లేదని, ఒక్క రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంకు వెళ్లే అవకాశం కల్పించారని దీనివల్ల పేదప్రజలకు తీవ్ర అన్యాయానికి గురికాక తప్పదని వారన్నారు. ప్రజల స్థిరాస్తుల రక్షణ లేని ఇటువంటి నల్ల చట్టం అమలు కాకుండా వైయస్సార్ పార్టీ కి ప్రజలు ఓటు తో బుద్ధి చెప్పాలని, అందువల్ల వైసీపీ ని ఓడించి, తెలుగుదేశం పార్టీని గెలిపించాలని లోతుగెడ్డ పిలుపునిచ్చారు.తెలుగుదేశం దేశం ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన వెంటనే ఏపీ టైట్లింగ్ చట్టం రద్దుచేస్తామని అధినేత చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని అన్నారు.

# వృద్ధులు ఇక్కట్లు భాధ్యత కూటమి దే

**కొత్తూరు, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోనికి వచ్చిన తర్వాత పెన్షన్ కోసం వృద్ధులు పడుతున్న తీవ్ర ఇబ్బందులపాపం కూటమి దే నని కొత్తూరు కోపరేటివ్ సొసైటీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ అన్నారు.సామాజిక భద్రత, వికలాంగులు పెన్షన్లు వారి బ్యాంక్ ఖాతాలకు జమచేస్తుందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం తో పెన్షన్ దారులు బ్యాంకులకు వెళ్లి తీసుకోవడం చాలా కష్టంగా ఉంటుందని ఆయన అన్నారు. వాలంటీర్లు ద్వారా నేరుగా పెన్షన్ చెల్లింపులు ఇంటికి వెళ్లి చేస్తుంటే తెలుగుదేశం భాగస్వామ్య పార్టీలు ఇబ్బందులు పడేలా వ్యవహరించాయని ఆయన ఆరోపించారు. పెన్షనర్లు కు ఇబ్బందుల కు గురి చేసిన కూటమి పార్టీలకు బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. వడాగాల్పుల్లో వృద్ధులు బ్యాంకులకు వెళ్లడమంటే వ్యయ ప్రయాసలతో కూడుకొన్న సమస్యని అన్నారు. కార్యక్రమంలో చింతాడతో



పాటు, మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, పార్టీ కార్యదర్శి వరాహ లింగం, ఒంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర పాల్గొన్నారు.

# బాబుతోనే అభివృద్ధి సంక్షేమం



**కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** నగర పరిధిలోని 21వ డివిజన్లో ఇంచార్జి పట్నాల పార్వతీశం, టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రజాగళం బాబు సూపర్ సిక్స్ పథకాల ప్రచారంలో గొండు శంకర్ పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని కర్రావీధి, న్యూ కాలనీ, భాకర్ సాహెబ్ పేట తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. నాడు చంద్రబాబు 200 రూపాయల పెన్షన్ను ఒక్కసారే రెండువేల రూపాయలకు పెంచితే, వెయ్యి రూపాయలు పెంచడానికి జగన్ కు అయిదేళ్లు పట్టిందని విమర్శించారు. అమ్మ ఒడి పేరుతో అమ్మలను మోసం చేసారని, రాష్ట్రంలో అక్క చెల్లమ్మలపై అకృత్యాలు జరుగుతున్నా పట్టించుకోని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. నగర వాసుల ఆశలను ఆవిరి చేసారని, స్టేడియం, ఆమదాలవలస రోడ్ నిర్మాణ పనులను అయిదేళ్లు అయినా పూర్తి చేయలేక పోయారని ఎద్దేవా చేసారు. నోటిఫికేషన్ వచ్చేముందు అభివృద్ధి పనుల పేరుతో శంకుస్థాపనలు చేస్తూ ప్రజలను మరోమారు వంచించేందుకు సిద్ధం అయ్యారని ఆరోపించారు. రాష్ట్రం, నగరం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. మోదీ. పవన్ కళ్యాణ్ సహకారంతో, సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమాంధ్ర ప్రదేశ్ గా రాష్ట్రాన్ని చంద్రబాబు నిలుపుతారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఎంపీగా రామ్మోహన్ నాయుడు. ఎమ్మెల్యే గా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బాసిన వెంకటేష్, లొట్టి సూరిబాబు, వివిధ డివిజన్ల ఇంచార్జిలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలాస కాశీబుగ్గలో జోరుగా సాగుతున్న మంత్రి ఎన్నికల ప్రచారం

**పలాస/మందస, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మంత్రి డా.సీదిరి అప్పలరాజు కోసం మేళతాళాలతో ఊరేగింపు ఒక వైపు.మరో వైపు గ్రామ మహిళలు పూర్ణ కలశాలతో ఎదురొచ్చి హారతులు పట్టి పలాస అభివృద్ధి ప్రదాతకు స్వాగతం పలికారు.గ్రామ దేవత చల్లని దీవెనలు ఉండాలని కోరుతూ మొక్కులు తీర్చారు.వార్డు అంత సందడి నెలకొంది.చిన్నాపెద్దా కేరింతలు నడుమ సాగుతున్న మంత్రి డాక్టర్ సీదిరి ఎన్నికల ప్రచారం.. మున్సిపాలిటీ లో మంత్రి డాక్టర్ సీదిరి చేసిన అభివృద్ధికి వార్డు ప్రజలంతా ఎన్నికల ప్రచారంలో పాల్గొని రాజన్న కి జగనన్నకు జైజైలు కొడుతున్నారు.. అడుగడుగునా రాజన్న కి జన నీరాజనం పలికిన ప్రజలు. అభివృద్ధి ప్రదాత మంత్రి డాక్టర్ సీదిరి ఎన్నికల ప్రచారం సంతోషం, హాయిగా ఆనందోత్సాహాలతో కేరింతలు నడుమ ఉల్లాసంగా సాగింది.. ప్రతి గడపగడపకు తిరుగుతు గడిచిన 5సంవత్సరాలు ఎంతో అభివృద్ధి చేసాము, ఇంకా అభివృద్ధి



కొనసాగాలంట ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, అసంబ్ల అభ్యర్థి గా తనను, పార్లమెంట అభ్యర్దిగా రాజన్న ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

**: ప్రిన్సిపల్ పైడి ప్రవీణ**



**నరసన్నపేట/పోలాకి, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్, కళాశాల లో ఆరువ తరగతి ప్రవేశానికి ఏప్రిల్ 21వ తేదీన నిర్వహించిన ప్రవేశ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. విద్యార్థులు వారి యొక్క హాల్ టికెట్ నెంబర్లను ఉపయోగించి ఆన్లైన్ ద్వారా ఫలితాలు తెలుసుకోవచ్చునని, విద్యార్థులు ప్రవేశ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా ఎంపిక నిర్వహించడం జరుగుతుం దని, ఎంపిక ప్రక్రియ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, మెరిట్ ఆధారిత ఎంపిక జాబితా వివరాలను త్వరలో వెల్లడిస్తామని ప్రిన్సిపల్ తెలియజేశారు. ఏపీ మోడల్ కళాశాల ఈదలవలసలో ఇంటర్మీడియట్ ప్రవేశాల కోరే 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఆన్లైన్ ద్వారా మే 22వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని, ఏపీ మోడల్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి సిఇసి గ్రూపులలో ప్రవేశాలు ఉంటాయని 10వ తరగతిలో విద్యార్థులు పొందిన అత్యధిక మార్కులు ఆధారంగా ఏపీ మోడల్ కళాశాలలో ప్రవేశాలు పొందవచ్చునని, ఉచిత విద్యతోపాటు క్రమశిక్షణ కలిగిన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని ప్రిన్సిపల్ పైడి ప్రవీణ ప్రకటనలో తెలియజేశారు.

## టిడిపి గెలుపే లక్ష్యం : వెంకన్న చౌదరి



**పలాస, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** వజ్రపుకొత్తూరు మండల ముఖ్య నాయకులు క్లస్టర్ ఇంఛార్జి యూనిట్ ఇంఛార్జి గ్రామ కమిటీ,బూత్ లెవెల్ ఏజెంట్ బూత్ లెవెల్ ఇంఛార్జి వివిధ కమిటీ లో ఉన్న నాయకులతో పలాస నియోజకవర్గం టీడీపీ సమన్వయకర్త వెంకన్న చౌదరి సమావేశం నిర్వహించి రానున్న ఎన్నికలను ఉద్దేశించి దిశ నిర్దేశం చేశారు.

## వైసీపీని వీడి టిడిపిలోకి



**పలాస, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** మందస మండలం మందస టౌన్ లో పలువురు వైసిపినీ వీడి టిడిపి లో చేరారు. తెలుగు దేశం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన గౌతు శిరీష. తెలుకుల సంతు, సిందిరి వాల్లబ్బారావు, కోరాడ జయరాం, పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, డొంకూరు తిరుపతి, జి.కె నాయుడు, లబ్బ రుద్రయ్య, రాజాన మహేష్, గువ్వాడ లక్ష్మీ నారాయణ, శిష్టు ప్రసాద్, గార క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఎన్నికల ప్రచారం జోరు



**పలాస/మందస, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో అభివృద్ధి ప్రదాత కి ఆనందోత్సాహాల నడుమ ఘన స్వాగతం పలికిన రాజాం పంచాయతీ ప్రజానికం.. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా అతి తక్కువ సమయంలో గోవిందపురం పంచాయతీలో వివిధ పథకాల ద్వారా అర్హులైన పేదలందరికీ డిబిటీ,నాన్ డిబిటి ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అందించిన అభి.. అక్షరాల సుమారు రూ.8.56 కోట్లు.. 60 సంవత్సరాల గౌతు కుటుంబ పాలనలో చెందని అభివృద్ధి మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచి ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తమ పంచాయతీకి చేసిన మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కి అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు.. కేరింతలు నడుమ ఉల్లాసంగా ఉత్సాహంగా యు.జి పురం పంచాయతీలో ముగిసిన మంత్రి డాక్టర్ సీదిరి ఎన్నికల ప్రచారం. ఫ్యాన్ గుర్తు పై ఓటువేసి అఖండ మెజారిటీతో మరలా గెలిపించుకుంటామని పంచాయతీ ప్రజలు హామీ.

## జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయనున్న నెస్లే, డాక్టర్ రెడ్డీస్

**శ్రీకాకుళం, ఏప్రిల్ 30, మేజర్‌న్యూస్:** వినియోగదారులకు వినూత్న న్యూట్రాస్యూటికల్ బ్రాండ్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు నెస్లే ఇండియా లిమిటెడ్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థలు ఒక జాయింట్ వెంచరు (జేవీ కంపెనీ) ఏర్పాటు చేయడానికి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించా యని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ రెండింటి సంయుక్త భాగస్వామ్యాన్ని జేవీ పార్ట్నర్స్ పిలుస్తారని ఈ భాగస్వామ్యం భారత్ లో డాక్టర్ రెడ్డీస్ బలమైన, స్థిరపడిన వాణిజ్య బలాలతో నెస్లే హెల్త్ సైన్స్ (ఎన్హెచ్ ఎస్సీ) విటమిన్, మినరల్స్, హెర్బల్స్, సప్లిమెంట్స్తో పాటు ప్రపంచ ప్రసిద్ధ శ్రేణి పోషకాహార ఆరోగ్య పరిష్కారాలను తీసుకువస్తుందన్నారు. భారత్లోని వినియోగదారుల కోసం మెటబాలిక్ హాస్పి టల్ న్యూట్రిషన్, జనరల్ వెల్నెస్, మహిళల ఆరోగ్యం, పిల్లల పోషకాహారం వంటి విభాగాలలో జేవీ భాగస్వాములు తమ బలాలను మిళితం చేయడంలో, వారి కాంప్లిమెంటరీ న్యూట్రాస్యూటికల్స్ పోర్ట్ఫోలియోలను పెంచుకోవడంలో ఈ జా యింట్ వెంచర్ సహాయం చేస్తుందన్నారు డాక్టర్ రెడ్డీస్ బ్రాండెడ్ మార్కెట్స్ (ఇండియా, ఎమర్జింగ్ మార్కెట్స్) సీఈఓ ఎం.వి. రమణ మాట్లాడుతూ ఈ జాయిం ట్ వెంచర్ మంచి ఆరోగ్యాన్ని అందించాలన్న ఉద్దేశం కలిగి ఉన్న రెండు కంపెనీల వినూత్న విధానమని నెస్లే హెల్త్ సైన్స్ గ్లోబల్ పోర్ట్ఫోలియో నుంచి ఆవిష్కరణలను భారత్లోని వినియోగదారులకు అందుబాటు లోకి తీసుకురావడానికి నెస్లే ఇండియాతో భాగస్వామ్యం కావడానికి సంతోషిస్తు న్నామని రెండు మాతృ సంస్థల పరస్పర బలాన్ని పెంచే ఈ వినూత్న విధానం వినియోగదారులకు నాణ్యమైన, సరసమైన ధరల్లో ఉత్పత్తులను అందుబాటులోకి తెస్తుందన్నారు.

